# మూల్యాంకన కోడింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి



తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 27 మార్చి 2025 | పేజీలు-23

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్



**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.**

**కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది**

**ఉగాది సందర్భంగా ఈ విస్తరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది**

**కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక సమావేశం జరిగింది.**

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ గురించి కొంతకాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఉగాది సందర్భంగా ఈ విస్తరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నేతలు హాజరైన ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరిగాయి. పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎవరికి కట్టబెట్టాలనే దానిపైనా అధిష్ఠానం ఓ అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది.కొత్త మంత్రివర్గంలో రెండు బీసీ, ఒక రెడ్డి, ఒక ముస్లిం, - మిగతా2లో

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి26:**

రబీ 2024 -25 కు గాను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని విసి హాల్ లో వరి కొనుగోళ్ళు - కేంద్రాల ఏర్పాట్లపై ఆమె సంబంధిత అధికారులతో - మిగతా2లో

# ఈనెల 28న నర్వ తైబజార్ వేలం

**నర్వ మార్చి 26 ప్రజా జ్యోతి**

నర్వ మండల కేంద్రంలో ఈ నెల 28 శుక్రవారం రోజున ఉదయం 11:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రత్యేక అధికారి,నర్వ ఎంపిడీఓ టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరం బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి బచ్చారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్వ మండల కేంద్రంలో నిర్వహించే తైబజారు బహిరంగ వేలం పాట వేయబడును.ఈ యొక్క వేలంపాటలో పాల్గొనేవారు గ్రామపంచాయతీ కి ఏ విధమైన బకాయిలు ఉండరాదని, వారి కుటుంబ సభ్యులు కూడా ఎలాంటి బకాయిలు ఉండరాదు.అలాగే వేలంపాట నిర్వహించే రోజు - మిగతా2లో



## ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్

-మొదటిపేజీ తరువాయి

ఒక ఎస్సీ సామాజిక వర్గాలకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తుండగా, ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పేరు ప్రముఖంగా ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ మీర్ అమీర్ అలీఖాన్‌కు అవకాశం ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయశాంతి పేరు కూడా చర్చల్లో ఉంది.అయితే, ప్రస్తుత మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ఊహాగానాలు సాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావును తప్పించే సూచనలు కనిపిస్తున్నాయి. వరుస వివాదాల్లో చిక్కుకున్న కొండా సురేఖ పదవి కోల్పోతారనే చర్చ పార్టీ వర్గాల్లోనూ జరుగుతోంది. కొత్త మంత్రివర్గ జాబితా మరో రెండు రోజుల్లో బయటపడే అవకాశం ఉంది. ఈ విస్తరణతో రేవంత్ రెడ్డి టీమ్‌లో కొత్త ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశిస్తున్నాయి.

**నలుగురికి అవకాశం**

తెలంగాణలో కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఈమేరకు కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక చొరవ చూపుతోంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, మీనాక్షి నటరాజన్, కేసీ వేణుగోపాల్‌లతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో క్యాబినెట్‌లో నలుగురు కొత్త మంత్రులను చేర్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఈ నిర్ణయం ఉందని తెలుస్తోంది.కొత్తగా మంత్రులుగా చేరనున్న వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జి. వివేక్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈ నలుగురూ విభిన్న సామాజిక వర్గాల నుంచి వచ్చినవారు కావడం గమనార్హం. వాకిటి శ్రీహరి ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ బీసీలకు ప్రాధాన్యతనిచ్చే కాంగ్రెస్ విధానాన్ని ప్రతిబింబిస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రోడ్లు?భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడిగా, పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. జి. వివేక్, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతగా, పార్టీకి కొత్త ఊపు తెచ్చే అవకాశం ఉంది. సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రాంతీయ సమతుల్యతను సాధించేందుకు ఎంపికయ్యారు.ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్‌లో 12 మంది మంత్రులు ఉండగా, గరిష్టంగా 18 మంది వరకు ఉండే అవకాశం ఉంది. ఈ విస్తరణతో ఆరు ఖాళీల్లో నాలుగు భర్తీ కానున్నాయి. ఈ చర్యల్లో ప్రాంతీయ, సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, గత ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ విస్తరణతో పార్టీలో అసంతృప్తిని తగ్గించి, ప్రభుత్వ పనితీరును మరింత బలోపేతం చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించనుంది. కొత్త మంత్రుల ఎంపికతో ప్రభుత్వంలో సమతుల్యత, సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించనున్నాయి.

# ఈనెల 28న సర్వ తైబజార్ వేలం

-మొదటిపేజీ తరువాయి

ఉదయం తైబజార్,అంగడి బజార్ లకు రూ 5 వేల చొప్పున డిపాజిట్ చేయాలన్నారు.అలాగే వేలంపాట కనీస ధర తైబజార్ 50,000/- ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు అన్నారు.

**వేలం పాట నిబంధనలు :-**

ఏదైనా కారణము చేత గుత్తేదారు నష్టము వచ్చినట్లయితే గ్రామ పంచాయతి బాధ్యత వహించదు.

ప్రభుత్వము నిర్ణయించిన వేలముల అనుకున్న మొత్తం రానట్లయితే తిరిగి వేలము నిర్వహించబడును.మొదటి వేలము యందు ఎవరైతే ఎక్కువగా పాటపాడిన ధర నుండి వేలము పాట మళ్ళీ నిర్వహించబడును.మరియు గుత్తేదారు కూడా వేలముల నిబంధనల మేరకు ప్రతి వేలమునకు నిర్ణయించిన డబ్బు డిపాజిట్ల ద్వారా వేలము తేది కన్న ఒక్కరోజు ముందు డిపాజిట్ చేయవలెను.

వేలము పాటలో సేబర పొందిన అతని డిపాజిట్, రెండవ పాట పాడిన వారి డిపాజిట్లు ఉంచుకొని మిగితా వారి డిపాజిట్ల లు తిరిగి ఇవ్వబడును.

నేలములు పొందిన గుత్తేదారులు నిబంధనల ప్రకారము తేది 01-04-2025 నుండి 31-03-2026 వరకు నిర్ణయించిన రేట్ల ప్రకారము వసూలు చేసుకొనవలెను.

వేలము పొందిన గుత్తేదారులు మీ పేరట వేలము సేబారా అయిన మొత్తమునకు సరిపోను స్వంత ఖర్చులతో ఇండ్లనుగాని స్థిరాస్థిలనుగాను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వవలెను.

వేలము పొందిన గుత్తేదారు సేబారా అయిన మొత్తము డబ్బులో 1/4వ వంతు డబ్బు వేలము పొందిన రోజు నుండి మూడు రోజులలోగా గ్రామ సంచాయతి నిధికి చాలానా ద్వారా చెల్లించవలెను.గడువు లోపల చెల్లించనిచో రెండవ పాటదారునికి వేలము ఇవ్వబడును మీరు ఇచ్చిన డిపాజిల్ తిరిగి వాపసు ఇవ్వబడదు.

సేవార పొందిన మొత్తములో 1/4 వంతు పోను మిగితా డబ్బుకు (9) సమాన కిస్తులలో %ాదీంి,ాదీ×,ఖచీ×ాచీ దీూాచీఖ% కి సంబదించిన (9) ఖాళీ చెక్కులు ఇవ్వగలరు.

ప్రతి నెల 5వ తేదీ న మార్చి నెల నుండి డిసెంబర్ నెల వరకు ఇవ్వవలసి ఉంటుంది. ప్రతి నెల 5వ తేది లోపల %ాదీంి, ాదీ×% బ్యాంకు నందు వేయబడును. ఒకవేళ వారి ఖాతాల యందు వేలము డబ్బు లేనట్లయితె చెక్కు బౌన్స్ కింద చట్టప్రకారముగా మీపై తగు చర్యలు తీసుకొనబడును. వేలము రద్దు పరచుటకు మరియు తిరిగి వేలము వేయుటకు పూర్తి అధికారములు గ్రామపంచాయతికి కలదు. సంత జరిగే ప్రాంతం లో వాహనాల రాక పోకలు జరగకుండా బ్యారికేడులు పెట్టి మార్కెట్ సజావుగా జరిపించే పూర్తి బాధ్యత వేలము పొందినవారిదే.

## ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలి

-మొదటిపేజీ తరువాయి

సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈసారి రబీ సీజన్ కు గాను జిల్లాలో వరి సాగు అంచనా, దిగుబడి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని అడిగారు. ఈ సారి సన్నరకం వరి ధాన్యానికి ప్రభుత్వం అదనంగా రూ.500 బోనస్ పెంచిందని ఆమె తెలిపారు. ఈసారి బోనస్ వస్తుండటంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ఎంతో పారిదర్శకంగా,నిబంధనల ప్రకారం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని ఆమె సూచించారు. కాగా ఈ జిల్లాలో రబీ సీజన్ కి 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ఉండవచ్చని వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ కలెక్టర్ కు తెలిపారు.అయితే ఏప్రిల్ రెండో వారంలో%ఎ% కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఐకెపి, సింగిల్ విండో, మెప్మా ద్వారా జిల్లాలో దాదాపు 102 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఆయా కేంద్రాల ద్వారా లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలను అనుకూలమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు,గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవరమైన వాటి కోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని ఆమె సూచించారు. అయితే కాంటాలు, టార్పాలిన్ల కు సంబంధించి మార్కెటింగ్ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికలు తప్పుగా ఉన్నాయని, వాటిని వెంటనే సరిచేసి పూర్తిస్థాయి నివేదికలు ఇవ్వాలని డిఎంఒ ను కలెక్టర్ ఆదేశించారు. దాదాపు 102 కొనుగోలు కేంద్రాలకు 3 వేల టార్పాలిన్లు అవసరం అవుతాయని ఆమె చెప్పారు. కేంద్రాలలో సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, సన్న రకం కు బదులు దొడ్డు రకం కొనుగోలు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే వరి కొనుగోలు కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జిల్లాలో ప్రధానంగా ఐదు రకాల సన్న రకం వడ్ల సాగు ఉందని, అందులో మరీ ముఖ్యంగా బి.పి.టి, ఆర్.ఎన్.ఆర్ సన్న రకం ధాన్యమే అధికంగా కేంద్రాలకు వస్తాయని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.సమీక్షలో ఆర్డీఓ రామచంద్ర నాయక్, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, జిల్లా సివిల్ సప్లై బాల్ రాజ్, ఆర్డీవో మేఘా గాంధీ, డి ఎం ఓ బాలమణి,అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, సింగిల్ విండో అధికారులు పాల్గొన్నారు.

## నిరంతరాయంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలు?

**ఊట నీటి పంపింగ్ ప్రక్రియ?**

**నాగర్ కర్నూలు :** బుధవారం ఎస్ఎల్బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,(ఎఐ) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు,4 ఎస్కవేటర్ లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని టన్నెల్ లోపల 2.5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 150 ఊఖ సామర్థ్యం గల 5 పంపింగ్ స్టేషన్ ల

## సీఎం రేవంత్ పాలనలో మత్స్యకారుల సమస్యలు పరిష్కారం

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ రిజర్వాయర్ మత్స్యకారులతో తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజాపాలనలో గత ప్రభుత్వంలో పరిష్కారం కాని మత్స్యకారుల సమస్యలు ఒక్కొక్కటిగా నేడు పరిష్కరించబడుతున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మత్స్యకారుల పక్షపాతి అని, రాష్ట్ర మత్స్యకారులందరికి న్యాయం చేస్తామని, వృత్తి నైపుణ్య పరీక్షలు చేయని వారికి చేయించి అర్హులైన వారందరికీ మత్స్య సొసైటీలో సభ్యత్వాలు కల్పిస్తామన్నారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన మత్స్యకారుల లైసెన్స్ లను రెండు నెలల్లో జారీ చేసి, వారికి జీవనోపాధి కల్పించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భూములు కోల్పోయిన గ్రామాలకు న్యాయం చేస్తామని, ఇతర సమస్యల్ని కూడా అతి త్వరలో పరిష్కరిస్తామని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ వెల్లడించారు.

# మూల్యాంకన కోడింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి







**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

**నాగర్ కర్నూల్, (టౌన్ )మార్చి 26 ప్రజా జ్యోతి**

పదవ తరగతి జవాబు పత్రాలు అమూల్యాంకన కోడింగ్ ప్రక్రియను అత్యంత పక్కడ్బందీగా నిర్వహించి,ప్రతి జవాబు పత్రాన్ని జాగ్రత్తగా కోడింగ్ నిర్వహించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జిల్లాకు చేరిన పదో తరగతి జాబు పత్రాలను ఈనెల 27వ తేదీ నుండి కోడింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు కోడింగ్ అధికారులు,సహాయ కోడింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ.మూల్యాంకన ప్రారంభించే కన్నా ముందు నిర్వహించే కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా సజావుగా నిర్వహించాలని జవాబు పత్రాలపై ఉన్న ఓఎంఆర్ షీట్స్ పై విద్యార్థి వివరాలను తీసివేసి కోడింగ్ చేసి మూల్యాంకనం అనంతరం ఆ విద్యార్థి వివరాలను జవాబు పత్రాలపై ఉంచే ప్రక్రియనే అత్యంత కీలకమైందని అన్నారు.ఎలాంటి పొరపాటులకు తావివ్వకుండా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు.ఈ శిక్షణ తరగతుల్లో ఏసీ రాజశేఖర్ రావు,చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య,యాదగిరి,సహాయ కోడింగ్ అధికారులు లతా,నాగరాజ్,కృష్ణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,వెంకటయ్య,పాండు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి26:**



నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ లో 20.04.2025 నుంచి 26.04.2025 వరకు జరగబోయే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ ఎస్ సి కి సంబంధించి మూడు సెంటర్లలో 600 మంది విద్యార్థులు,అలాగే ఇంటర్మీడియట్ ఐదు సెంటర్లలో 990 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు.ఆయా పరీక్షల పూర్తి ఏర్పాటును జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు.అధికారులు అందరూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ... పరీక్షలలో సెంటర్ల దగ్గర పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డి ఎస్ పి నల్లపు లింగయ్య ,జిల్లా విద్యాశాఖ టాస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,డి ఎం హెచ్ ఓ సౌభాగ్య లక్ష్మి, డి ఐ ఒ సుదర్శన్ రావు, పోస్ట్ ఆఫీస్ సూపర్ఇండెంట్ , డి పి ఓ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్

**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 26:**



జోగులాంబ గద్వాల జిల్లా వాసి బుధవారం రోజు ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ ఎస్ యూ ఐ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ.. గద్వాల జిల్లాలో ఉన్నటువంటి సమస్యలు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నటరాజన్ కు వివరించడం జరిగింది. గద్వాల విషయాలపై అనుకూలంగా స్పందించిన మీనాక్షి నటరాజన్ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా చేపడుతానని తెలిపింది.

# వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి**






**గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బుధవారం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ వైద్య కళాశాల లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య విద్యార్థులను ఉద్దేశించి వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి అని తెలియజేశారు.వైద్య విద్యార్థులు చెడు అలవాట్లకు,డ్రగ్స్ కు బానిస కాకుండా క్రమశిక్షణ కలిగి ఉండాలని తెలియజేశారు.వైద్య విద్యార్థులు తమ లక్ష్యం సాధించుకునే దిశగా కష్టపడి చదవాలన్నారు.వైద్య విద్యార్థులు ఓర్పు,సహనం అలవర్చుకొని పేషంట్ల యెడల ప్రేమతో నడుచుకోవాలని,మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు.వైద్య విద్యార్థులు సేవా దృక్పథం కల్గి జీవించాలని, కష్టపడి చదివి,తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

# బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలికి సన్మానం



**గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు బుధవారం టి ఆర్ పి ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా ఆఫీస్ నందు జోగులాంబ గద్వాల జిల్లా పద్మశాలి సంఘం కన్వీనర్ కోట నరసింహులు ఆధ్వర్యంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా నియామకమైన పద్మశాలి ముద్దుబిడ్డ గద్వాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ అక్కల రమా సాయిబాబాని పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి పద్మశాలీలందరూ కూడా రాజకీయంగా ఎదగాలని ఒకరికొకరు పరస్పరంగా సహాయ,సహకారాలు చేసుకుని రాజకీయంగా ఎదగాలని చేనేత పద్మశాలి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అందుకు పద్మశాలీయుళ్ళందరూ కూడా కలిసికట్టుగా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీయుల ఐక్యతతో అత్యధిక స్థానాలలో పద్మశాలి కులభాందవులు కైవసం చేసుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అందరు కూడా కలిసికట్టుగా సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, టీపీసీసీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్ని నాగరాజు,టి ఆర్ పి ఎస్ నాయకులు పులిపాటి కిట్టు,భావండ్ల వెంకటేష్,ఏర్వ రామన్న,బుదార్పు నాగరాజు,ఏర్వ రాజశేఖర్,పోతు భీమేష్, పగడాకుల శంకర్,కోట లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గద్వాల డిపోకు నూతన డిఎంగా సునీత

**-మారుమూల గ్రామాల నుండి గద్వాల జిల్లా కు వస్తున్న ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతలు తీసుకుంటా**




**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 26:**

జోగులాంబ గద్వాల జిల్లాకు గద్వాల డిపో డిఎంగా సునీత బాధ్యతలు బుధవారం చేపట్టిన అనంతరం కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే ఇవ్వడం జరిగినది,ఈ కార్యక్రమంలో సిఐ జోగమ్మ,మరియు కార్మికులు భాస్కర్, వెంకటయ్య,రామ్నాథ్, ప్రభాకర్,దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావులు కలలుగన్న బాటలో మనం నడవాలి



**-జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం**
**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ వల్లనే భారత దేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం**
**-రాజ్యాంగంను కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది**
**-రాజ్యాంగం వలనే మనము భారతదేశంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం**
**-ప్రతి తాలూకా ప్రతి మండలం ప్రతి గ్రామంలో గల్లి గల్లి లో రాజ్యాంగం గురించి తెలపాలి**
**-రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి పార్టీ కుట్ర చేస్తుంది**
**-అడుగడుగున బిజెపి పార్టీ నాయకులను అడ్డుకోవాలి**
**-రాజ్యాంగం వలనే అధికారంలో ఉన్నాం అనేది మరిచిన బిజెపి పార్టీ నాయకులు**
**-బిజెపి ప్రభుత్వం హిందీని భారతీయ భాష చేయాలని కుట్ర పన్ను తుంది**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మార్చ్ 26:**

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం బీచ్పల్లి సాగర్ ఫంక్షన్ హాల్ లో జై బాపు,జై భీమ్,జై సమిదాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ మరియు తెలంగాణ సాంస్కృతిక శాఖ ఛైర్మెన్ వెన్నెల గద్దర్ మరియు రాష్ట్ర జోగులాంబ గద్వాల జిల్లా సమన్వయకర్త క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బిజెపి పార్టీకి 400 సీట్లు వచ్చి ఉంటే భారత రాజ్యాంగాన్ని మార్చేవారు అయినప్పటికిని వారు ప్రయత్నం చేస్తూ ఉన్నారు కాబట్టి భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి పౌరుడు పై ఉంది. కాబట్టి గాంధీజీ మరియు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మహాత్మ గాంధి చూపిన మార్గంలో నడుస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుతూ దేశ ప్రజలను మభ్య పెడుతూ మనువాద సిద్ధాంతాన్ని ప్రజల పైన రుద్దుతున్న భారతీయ జనతా పార్టీని ఎండగడుతూ రాజ్యాంగ పరిరక్షణ పైన అవగాహన కల్పించే దిశగా గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం హిందీని జాతీయ భాష చేయాలని కుట్ర పన్నుతున్నారు తెలుగు ప్రాంత ప్రజలకు అన్యాయం చేసే ఈ చర్యను అడుగడుగునా అడ్డుకోవాలని అన్నారు. రాజ్యాంగం యిచ్చిన హక్కుల ద్వారానే మనం ప్రశ్నించ గలుగుతున్నాం మన హక్కులను సాధించ గలుగుతున్నం కనుక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జోగులాంబ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ జిల్లా ఇన్చార్జి సరితతిరుపతయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్ మరియు అల్లంపూర్ తాలూకా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్వాల జిల్లా లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పనులు నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు





**గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన కార్యకలాపాలను పరిశీలించి, పనుల పురోగతిపై కీలక సూచనలు అందించారు. అనంతరం గ్రామంలోని కోళ్ల షెడ్,పశువుల షెడ్, పరిశీలించి,నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కోళ్ల షెడ్,పశువుల షెడ్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలుకలిగించే విధంగా రూపొందించాలనీ,రైతులకు, కూలీలకు దీని ద్వారా మరింత ఆదాయం పెరుగుతుందని తెలిపారు. తదుపరి గోనుపాడు గ్రామాన్ని సందర్శించి,అక్కడ చేపట్టిన ల్యాండ్ డెవలప్మెంట్ పనులను పరిశీలించి,కూలీలతో మాట్లాడి వారి పనిపద్ధతులు,వేతన చెల్లింపుల గురించి తెలుసుకున్నారు. పనులు లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేయాలని,మస్టర్ జనరేషన్ కచ్చితంగా పాటించాలని ఏపీవో కు ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డును పరిశీలించి,తడి పొడి చెత్త వ్యర్థాలను వేర్వేరుగా విభజించి శాస్త్రీయంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్










**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మార్చి26:**

నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి నారాయణ పేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ అన్నారు. . బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గత జనవరి 7 న జరిగిన రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చించిన అంశాలు, చేపట్టిన పనుల గురించి శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేప్పట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ పాయింట్లలో మాగనూరు మండలం గుడే బల్లూరు, మక్తల్ పట్టణం, మరికల్ మండలంలో పెద్ద చింత కుంట వద్ద భారీ కెడ్స్, ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోస్గి మండలంలోని నాచారం వద్ద ఇంకా రహదారి పనులు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ప్రధాన రహదారుల పక్కనే ఉన్న పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా బారీకేడ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అలాంటి పాఠశాలలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అక్కడ కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అయితే జిల్లాలో 2021 నుంచి 2025 వరకు మొత్తం 688 రోడ్డు ప్రమాదాలు జరిగితే వాటిలో 404 మంది మృతి చెందారని, మిగతా వారికి గాయాలు అయ్యాయని ఎస్పీ వెల్లడించారు. ఆయా ప్రమాదాలు ఎక్కువగా డ్రైవర్లు మద్యం తాగి నడపటం వల్ల, డ్రైవర్ల అజాగ్రత్త వల్లె జరిగాయని, ఆ ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం నుంచి రాత్రి వేళ అది కూడా జాతీయ రహదారులపైనే జరిగాయని ఆయన తెలిపారు. ఇంకా చాలా ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి పోలీసులకు సమాచారం అందటం లేదని, ప్రమాదం జరిగిన మూడు రోజులకు వచ్చి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినప్పుడు ఆయా అస్పతుల నుంచి సమీప పోలీసు స్టేషన్ల కు సమాచారం అందించే విధంగా వైద్య శాఖ అధికారులు కొంత చొరవ చూపాలని ఎస్పీ కోరారు. తమ శాఖ పరంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, రోడ్ సేఫ్టీ ఎన్ ఫోర్స్ మెంట్ బృందాల నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. జిల్లాలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల వివరాలను కూడా ఎస్పీ వివరించారు. అంతకు ముందు జాతీయ రహదారి ఏ ఈ ఈ శాలిని మాట్లాడుతూ.. మక్తల్ పరిధిలో ని బ్లాక్ స్పాట్స్ బొందల కుంట, దండు, నల్ల జానమ్మ, మక్తల్ - నారాయణ పేట క్రాస్ రోడ్ వద్ద సైన్ బోర్డులు, రబ్బల్ స్ట్రిమ్స్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మక్తల్ సీ ఐ రామ్ లాల్ మాట్లాడుతూ..చందాపూర్, కృష్ణ వరకు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ధన్వాడ - కొండాపూర్ మార్గ మధ్యలోనూ సైన్ బోర్డ్ లు మరికల్ సీ ఐ కోరారు. అప్రోచ్ రోడ్ల ను కూడా కవర్ చేయాలని డిఎస్పి నల్లపు లింగయ్య సూచించారు. గత సమావేశంలో నిర్ణయించినట్లు మక్తల్ లో ఆర్టీసీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారినీ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి తెలిపారు. అయితే రోడ్ సేఫ్టీ మీటింగ్ లో చర్చించిన అంశాలను నమోదు చేసుకుని శాఖల వారీగా అధికారులు చేయాల్సిన, చేస్తామన్న పనులను వారికి మధ్యలో గుర్తు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బి డి ఈ రాములు కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలోమ్,ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, పీ ఆర్ ఈ ఈ హిర్యా నాయక్, డి ఎస్ పి వో సుధాకర్ రెడ్డి, సీ ఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తునికి శ్రీ నల్ల పోచమ్మ హుండి ఆదాయం 6 లక్షల 74 వేలు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి26**



మండల పరిధిలోని తునికి శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం హుండీ ఆదాయం రూ 6లక్షల,74 వేల,73 రూపాయలు వచ్చినట్లు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ తెలిపారుఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయంలో వద్ద బుధవారం ఈవో రంగారావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులు శివప్ప రాజేశ్వర్ విగ్నేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మూడు నెలల 13 రోజులకు సంబంధించి అధికారులు, పోలీసులు, రాజరాజేశ్వరి సేవాసమితి వేములవాడ భక్తుల సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించాగా. రూ 6లక్షల,74 వేల,73 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఆదాయాన్ని దేవాదయ శాఖ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి నారాయణరెడ్డి పద్మ రాజశేఖర్, ప్రభాకర్ చారి, రాములు బిక్షపతి పర్వతాలు సునీత శంకర్ గౌడ్ అలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి మల్లేశం, సాయ గౌడ్ మాజీ సర్పంచ్ సాయిలు మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి గ్రామ పెద్దలు ఆలయ సిబ్బంది రాజు, అశోక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న సీఐ



**గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం గద్వాల సీఐ టంగుటూరి శ్రీను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం,చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం విష్ణు ఆలయాన్ని సిఐ సందర్శించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,పూజయ్య తదితరులు ఉన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం కొరకు దరఖాస్తుల స్వీకరణ సిర్గాపూర్ ఎంపీడీఓ

**సిర్గాపూర్ మార్చి 26(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ బుధవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఏబీసీ/ఈడబ్ల్యూఎస్ యువతకు ఆర్థిక సహాయం అందించడమ్ జరుగుతుంది. 21-55 మధ్య వయసు గల వారు ఆన్లైన్లో https://tgobmms.cgg.gov.in/ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేయుటకు కావల్సిన పత్రాలు

1. ఆధార్ కార్డు 2. రేషన్ కార్డు లేదా ఆదాయం ధ్రువీకరణ పత్రము 3. కుల ధృవీకరణ పత్రం 4. పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ ఒకవేళ రవాణా సంబంధిత స్కీం అప్లై చేసుకున్నట్లయితే 5. పట్టాదార్ పాసు పుస్తకం వ్యవసాయ సంబంధిత స్కీమ్ 6. సదరం సర్టిఫికెట్ 7. పాస్పోర్ట్ సైజ్ ఫోటో ధరఖాస్తుదారులు ఆన్లైన్లో చేసుకున్న ధరఖాస్తు ఫామ్ మరియు పైన పత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించగలరని ఎంపీడీఓ మల్సూర్ నాయక్ పేర్కొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**-నర్సాపూర్ సిడిపివో హేమ భార్గవి**



కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి26

మండలంలోని తిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రాన్ని నర్సాపూర్ సిడిపివో హేమ భార్గవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని ప్రీస్కూల్ కార్యక్రమాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత , ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలు తల్లులు తో పాటు సిడీ పీఓ కూడా భోజనం చేశారు. ప్రతిరోజు ఆరోగ్య లక్ష్మి భోజనం మెనూ ప్రకారం వండాలని టీచర్ కి సూచించారు. అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి అంగన్వాడి కేంద్రం టీచర్ ఆయా తదితరులు పాల్గొన్నారు

## జొన్నలకు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.



నారాయణఖేడ్:

రైతులు పండించిన జొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో జొన్న పంటను మార్కెట్లోకి తీసుకువస్తున్నారు. అపంటను కొనుగోలు చేయడానికి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని అని అన్నారు. అలాగే జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పించాలని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వక నీటి సమస్య వల్ల జొన్నలు ఎండిపోయి దిగుబడి లేకపోవడంతో రైతులు నష్టపోయారని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రవీందర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు, విఠల్ రావు, అంజా గౌడ్, మాలకొండ, సాయి రెడ్డి, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఐజ పోలీస్ స్టేషన్ ను,పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు







గద్వాల మార్చి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణం లోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను,ఉత్తనూరు జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని,పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా విద్యా శాఖ అధికారులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలు నిర్వహణ ఉండాలనీ ఆదేశించారు.అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని,దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు,ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు.10 వ తరగతి కేంద్రాలను సందర్శించి పరిశీలించిన అనంతరం జిల్లా ఎస్పీ ఐజ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను,రికార్డ్ లను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు.అందులో భాగంగా సిబ్బంది తో మాట్లాడుతూ,వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. అన్నీ రకాల విధుల పట్ల సిబ్బంది అవగాహాన కలిగి ఉండాలనీ,గ్రామాలలో ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు.ఫిర్యాదు దారులతో గౌరవం తో మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణం లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనీ,పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు.ఎస్పి వెంట డి.ఎస్పి వై మోగిలయ్య, శాంతి నగర్ సీఐ టాటా బాబు ఉన్నారు.

# వైద్యాధికారుల పనితీరు బేష్





**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ ( ప్రజాజ్యోతి)

జిల్లాలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పడంలో వైద్యాధికారుల పనితీరే నిదర్శనమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు.బుధవారం నార్సింగి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు తార్కాణాలుగా పేర్కొన్నారు. కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా అత్యాధునిక పరికరాలు, మౌలిక సదుపాయాలు, వసతులతో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్య వేక్షిస్తున్నామని ఇన్ పేషెంట్ వసతుల విషయంలో బెడ్లు బెడ్ షీట్లు మరుగుదొడ్లు, మెరుగు పరుస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం క్లస్టర్ వారీగా తీసుకుని హెడ్ క్వార్టర్ లో ఉండే మహిళలే కాకుండా సుదూర ప్రాంత మహిళలకు కూడా ఈ సదుపాయం అదే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్ (ప్రజాజ్యోతి)

యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ప్రారంభం పోస్టర్ను కలెక్టర్ ఆవిష్కరించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారు లు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద జిల్లాలో SC, ST, BC, Minority 2 EBC/EWS యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత మండలాలు మరియు మున్సిపాలిటీలలోని సంక్షేమ వర్గాల జనాభా మేరకు యూనిట్లు మంజూరు చేయబడుతుందన్నారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు. వయస్సు: వ్యవసాయేతర పథకాలకు 01.07.2025 నాటికి 21-55 సంవత్సరముల మధ్య వయస్సు, వ్యవసాయ మరియు వ్యవసాయ ఆధారిత పథకాలకు 21-60 సంవత్సరముల మధ్య వయస్సు ఉండాలని తెలిపారు. ఆదాయ పరిమితి: గురించి వివరిస్తూ . గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సర ఆదాయం రూ.1,50,000/- వరకు ఉండాలన్నారు. పట్టణ మరియు మున్సిపాలిటీ / నగర పంచాయతీ పరిధి వారికి సంవత్సర ఆదాయం రూ.2,00,000/- వరకు ఉండాలని అదేవిధంగా. రేషన్ కార్డ్ లేకుంటే మీసేవ కేంద్రం ద్వారా జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రం జత చేయవలెను. తెలిపారు. అవసరమైన పత్రములు: గురించి వివరిస్తూ1. ఆధార్ కార్డ్,2. రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం. కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఆవిర్భావం తరువాత జారీ చేసినవి). డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా పథకాలు) పట్టాదార్ పాస్ పుస్తకం (వ్యవసాయ పథకాలు). సదరం సర్టిఫికేట్ (దివ్యాంగులు). పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 8. ఉల్నెరబుల్ గ్రూప్స్ సర్టిఫికెట్ (మండల స్థాయి కమిటీ ధృవీకరణ) ఉండాలన్నారు రాయితీ వివరములు గురించి కలెక్టర్ మాట్లాడుతూస్వయం ఉపాధి పథకం యూనిట్ విలువ-50,000/- వరకు 100 శాతం సబ్సిడీ,.50,0001/- .1,00,000/- 90% సబ్సిడీ,.1,00,001/- .2,00,000/- వరకు 80 శాతం సబ్సిడీ,.2,00,00 .4,00,000/-వరకు 30% సబ్సిడీ/- వనరబుల్ గ్రూప్స్ అప్ టు ఒక లక్ష వరకు 90%,10% ఈ, ఎం, ఎఫ్ ఉంటుందన్నారు, మైనర్ ఇరిగేషన్ వాటికి 100% సబ్సిడీ ఉందన్నారు. ఇతర నిబంధనలు: గురించి కలెక్టర్ వివరిస్తూ ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో ఒక్క కుటుంబం నుండి ఒక్కరికి మాత్రమే స్వయం ఉపాధి పథకం మంజూరుకు అర్హులు. అని అన్నారు. మొత్తం యూనిట్లలో 25% మహిళలకు కేటాయించబడును. అని తెలిపారు. ఒంటరి, వితంతు మహిళకు ప్రాధాన్యం వస్తున్నట్లు పేర్కొన్నారు, దివ్యాంగులకు 5% రిజర్వేషన్లు ఉంటాయన్నారు.తెలంగాణ ఉద్యమం, SC వర్గీకరణ పోరాటంలో పాల్గొన్న అమరుల కుటుంబాల వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆన్ లైన్ దరఖాస్తు చివరి తేది,మండల స్థాయి కమిటీలు అర్హుల ఎంపికలు పూర్తి చేయుట జిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితాల పరిశీలన మరియు మంజూరీ రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయుట ఉంటాయన్నారు. ఆన్లైన్ దరఖాస్తులు చివరి తేదీ ఏప్రిల్ 5 వరకు ఉందని, మండల స్థాయి కమిటీ అర్హుల ఎంపికలు, ఏప్రిల్ 6 నుండి, మే 20 వరకు ఉంటాయన్నారు, జిల్లా స్థాయి కమిటీ లబ్ధిదారుల జాబితా పరిశీలన మరియు మంజూరు మే నెల 21 నుండి మే-31 మే వరకు ఉంటాయన్నారు, రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల మంజూరు పత్రాలు జూన్-02, 2025 నుండి 9 జూన్ 2025 వరకు ఉంటుందన్నారు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆన్ లైన్ అప్లికేషన్ పూర్తయిన తదుపరి, అట్టి అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకొని గ్రామీణ ప్రాంత దరఖాస్తుదారులు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయములో. సమర్పించాలన్నారు.లేదా పట్టణ ప్రాంత దరఖాస్తుదారులు అయితే సంబంధిత మున్సిపాలిటీ కార్యాలయములో సమర్పించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి ,ఇతర శాఖ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలి

**-ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ**

**-25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ (ప్రజాజ్యోతి )

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమ బద్ధీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారు లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారుడి ప్లాట్ ను పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కడపల్ గ్రామంలో ఉమా సంగమేశ్వర దేవాలయంలో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న

**-నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్**



సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్:

సిర్గాపూర్ మండలంలోని కడపల్ గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించిన ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో నారాయణఖేడ్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ స్వరూప్ షెట్కర్ మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి మార్గదర్శకత్వాన్ని ఇస్తాయి. ఉమా సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కొండాపూర్ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఎస్ వీరిశెట్టి, మల్లయ్య పంతులు, సంగప్ప, ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .

## బాబా నగర్ లో భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**-మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**-యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్**



జహీరాబాద్, మార్చ్ 26( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ జహీరాబాద్ మండలం బాబా నగర్ గ్రామంలోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడు తూ, హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం గ్రామంలోని భక్తుల నమ్మ కానికి, సామూహిక శక్తికి ఇది ప్రతీక గ్రామాభి వృద్ధికి, ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలా అని ఆకాంక్షించారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ





**-మెదక్ జిల్లా డి డబ్ల్యు ఓ హైమావతి**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 26**

మండల కేంద్రంలోని బుధవారం అంగన్వాడీ2.3.5 వ కేంద్రాన్ని హైమావతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని ప్రీస్కూల్ కార్యక్రమాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలు తల్లులు తో పాట డి డబ్ల్యు ఓ భోజనం చేశారు ప్రతిరోజు ఆరోగ్య లక్ష్మి భోజనం మెనూ ప్రకారం వండాలని టీచర్ కి సూచించారు. అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

# బొడ్మట్ పల్లిలో తైబజార్ వేలం



**టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):**

మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామ పంచాయతీ లో కూరగాయల మార్కెట్ వేలం ను స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో విఠల్ అధ్యక్షతన పంచాయతీ సెక్రెటరీ కె.మౌనిక నిర్వహించారు. ఈ కూరగాయల మార్కెట్ వేలం 2025 - 2026 సంవత్సరానికి గాను బుధవారం వేలం వెయ్యడం జరిగింది. దీనిని 1,30,500 రూపాయలకు కొటంగారి శంకరయ్య దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందోల్ కిష్టయ్య,భవాని అంజయ్య, చీలపల్లి రవిశంకర్,ముద్దాపురం వీరన్న,గడ్డం రమేష్,ముద్దాపురం వీరయ్య,భవాని లింగం,బేగరి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవం



**అల్లాదుర్గం మార్చి 26 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం. మండల పరిధిలోని బహిరంన్ దిబ్బ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ 26వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా గ్రామస్తులు, మహిళలు, బోనాలతో భక్తిశ్రద్ధలతో ఆలయం వద్దకు చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రతిది చెక్కు చెదర కుండా ఉంది

**-రెయిన్ గేజ్ మరియు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ల తనిఖీ**

**-జిల్లా సీపీఓ బద్రీనాథ్**

**మెదక్ (ప్రజాజ్యోతి)**



మెదక్‌లో ని రెయిన్ గేజ్ మరియు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ (AWS)ని సీపీఓ బద్రీనాథ్ బుధవారం తనిఖీ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో వర్షాకాలానికి ముందు అన్ని రెయిన్ గేజీ స్టేషన్‌లు, ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో సిపిఓ బద్రీనాథ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, హైదరాబాద్ డైరెక్టర్ ఆదేశాలు జారీ కలవని దీని దృష్టిలో పెట్టుకుని, మెదక్ లోని రెయిన్‌గేజ్ స్టేషన్ మరియు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ (AWS) ను తనిఖీ చేసి, ప్రతిదీ సంతృప్తికరంగా మరియు చెక్కుచెదరకుండా ఉందని తెలిపారు. మెదక్ జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో 21 మాన్యువల్ రెయిన్‌గేజ్ స్టేషన్లు ఉన్నాయని, మండల ప్రధాన కార్యాలయం మరియు ఇతర ప్రదేశాలలో 36 ఆటోమేటిక్ వాతావరణ కేంద్రాలు ఉన్నాయని సీపీఓ పేర్కొన్నారు. ఈ స్టేషన్లను తనిఖీ చేసి నివేదిక సమర్పించేందుకు డివిజనల్ డీఎస్‌వోలకు కేటాయించామన్నారు. మాన్యువల్ రెయిన్ గేజ్ స్టేషన్‌లలో, గత 24 గంటలలో (నిన్న ఉదయం 8:30 నుండి ఈరోజు ఉదయం 8:30 వరకు) వర్షపాతం కొలుస్తారని. AWS ఐదు వాతావరణ పారామి తులను కొలుస్తుందని వర్షపాతం, గాలి వేగం, గాలి దిశ, తేమ మరియు ఉష్ణోగ్రత ఒక గంట వ్యవధిలో కావలసిన ప్రదేశంలో. ప్రస్తుతం, ప్రతి మండలంలో 10 కి.మీ x 10 కి.మీ గ్రిడ్‌లో కనీసం ఒక AWS ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఎమ్మెస్ ఓ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన నాయిని వెంకట్ గౌడ్



**కొల్చారం(ప్రజాజ్యోతి)**

మండలం లోని పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వడ్డేర కాలని వాసి నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దంగుల శేకులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందారు. కాగా మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు 5000- రూపాయలు, కొమ్ముల రాజాగౌడ్ 2500- రూపాయలు ఆర్థిక సహాయం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్దిరాములు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, చింతకుంట ఏగొండ, నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఏఐసిసి ఇన్చార్జ్ కలిసిన డిసిసి అధ్యక్షులు


**-స్థానిక సంస్థల ఎన్నికల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి**

**-ఆదేశించిన మీనాక్షి నటరాజన్**

**మెదక్ ప్రతినిధి( ప్రజాజ్యోతి)**

ఢిల్లీలో ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ తో మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను ముందుకు సాగుతూ తీసుకుపోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న స్కీములన్ని ప్రజలకు అందజేయాలని ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ సూచించారని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని నూటికి నూరు శాతం గెలిపించాలని రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ను ఆదేశించినట్టు తెలిపారు. మెదక్ జిల్లాలో ఎవరైతే 10 సంవత్సరా లుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్కేలా చూడాలని ఆంజనేయులు గౌడ్ ఆమెను కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు డిసిసి అధ్యక్షులు పాల్గొనగా వీరితో పాటు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యే ల్లుగారి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.





# వైద్య సిబ్బంది పనితీరు బేష్






**-జిల్లా వైద్యాధికారి శ్రీరామ్**

కొల్చారం ( ప్రజాజ్యోతి)

రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ప్రమాణాలు మెరుగయ్యాయని వైద్య సిబ్బంది పనితీరు భేష్ అని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ కొనియాడారు.బుధవారం కొల్చారం మండల రంగంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా పరిశీలించారు. దవాఖానలోని ఓపీ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోగులకు అత్యుత్తమ, నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆసుపత్రిలోని విభాగాల మెరుగైన నిర్వహణకు తార్కాణాలుగా పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్య వేక్షిస్తున్నామని ఇన్ పేషెంట్ వసతుల విషయంలో బెడ్లు బెడ్ షీట్లు మరుగుదొడ్లు, మెరుగు పరుస్తున్నట్టు తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం క్లస్టర్ వారీగా తీసుకుని హెడ్ క్వార్టర్ లో ఉండే మహిళలే కాకుండా సుదూర ప్రాంత మహిళలకు కూడా ఈ సదుపాయం అదే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట వైద్యాధికారులు నవీవ్ , డాక్టర్ ప్రవీణ్ సిబ్బంది శోభ, ప్రభాకర్ రెడ్డి,సంధ్య, శ్రీనివాస్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉమా సంగమేశ్వర కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న విజయ్ పాల్ రెడ్డి



సిర్గాపూర్ మార్చి 26(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామ శివారులో ఉన్న ఉమా సంగమేశ్వర కళ్యాణ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారులు, గ్రామ పెద్దలు ఆయనకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి మార్గదర్శకత్వాన్ని ఇస్తాయని ఉమా సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో అయన వెంట కడ్పల్ మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ ప్రతాప్ రెడ్డి, బి.భద్ర రెడ్డి, సిహెచ్.రామ్ రెడ్డి, ఒంటరి నారాయణ్ రెడ్డి, సిహెచ్.వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ గౌడ్,పీఈటి విట్టల్ నాయక్, మల్లయ్య పంతులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్దలు ఉన్నారు.

## రంగంపేట తైబజార్ వేలం రెండు లక్షల రెండు వేలు



కొల్చారం ( ప్రజాజ్యోతి) (మార్చి 26 )

వాణిజ్య వ్యాపార కేంద్రమైన రంగంపేట కూరగాయల మార్కెట్ తై బజార్ రెండు లక్ష రెండు వేల రూపాయలకు కొమ్ముల సాయగౌడ్ వేలం పాట లో దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి రాజు తెలిపారు. మండలం లోని రంగంపేట గ్రామంలో ప్రతి శుక్రవారం నిర్వహించే కూరగాయల మార్కెట్ తై బజార్ వేలంపాట బుధవారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రాజు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో 2025-26 సంవత్సరానికి సంబంధించి తై బజార్ వేలం పాటనిర్వహించారు. వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా పదివేల రూపాయలను డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన మద్దెల చంద్రశేఖర్, అల్లి చందు, జోగయ్య, కొమ్ముల సాయ గౌడ్, నలుగురు వేలంపాటలో పాల్గొన్నారు. అందులో రెండు లక్షల 2 వేల రూపాయలకు వేలం పాట పాడి కొమ్ముల సాయ గౌడ్ మార్కెట్ తై బజార్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొండ కృష్ణ, బండి రమేష్, కొమ్ముల రవీందర్ గౌడ్, వెంకట్ గౌడ్, బాలరాజ్ , నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్ వేముకుంటలో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి,మార్చ్ 26 (ప్రజాజ్యోతి):



రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట లో సీనియర్ నాయకులు అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ... రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని పిఏసి ఛైర్మన్ గాంధీ అభిలషించారు.రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు.ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు విజయవంతం చేసిన మైనార్టీ సోదరులందరికీ కృతజ్ఞతలు

**-మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి )



ఇఫ్తార్ విందుకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ముస్లిం మైనార్టీ సోదరులందరికీ పేరుపేరున మెదక్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.ఇంత భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం హర్షించదగిన విషయం మన్నారు .పార్టీ మీద,నా మీద ముస్లిం సోదరులు చూపిన ఆదరాభిమానాలు ఎప్పటికీ మర్చిపోనని చెప్పారు .ఎప్పటికీ మా మీద ఇలాగే ముస్లిం మైనారిటీ సోదరుల ప్రేమ అభిమానం ఆప్యాయత ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని తెలిపారు, మా పార్టీ మైనారిటీ నేతలు రెండు రోజుల నుండి కృషిచేసి విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమానికి మైనారిటీ నేతలు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారని వారికి కూడా హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



కొల్చారం (ప్రజాజ్యోతి) (మార్చి 26 )

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మాజీ సి డి సి చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాడు మండల పరిధిలోని చిన్నగనాపూర్ గ్రామంలో ఇరువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాణావత్ మంజుల 11,500 మరియు నుహసవాద్ బుజ్జి 33500 - రూపాయలు చెక్కులను పంపిణీ చే శారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల మాజీ డైరెక్టర్ బాగా రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ రాజా గౌడ్, సొసైటీ డైరెక్టర్ మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు సందీప్,విట్టల్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగునీరు పొదుపుగా వాడుకోవాలి

**-వ్యవసా యాధికారి శ్వేత కుమారి**

కొల్చారం ( ప్రజాజ్యోతి) (మార్చి 26 )



రైతులు సాగునీరు పొదుపుగా వాడుకొని పంటలను పండించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి సూచించారు.వరి పంట పొలాల సందర్శనలో భాగంగా బుధవారం నాడు మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలోని వరి పంట పొలాలను పరిశీలించారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడం వలన నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని రైతులు పంటలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అంబిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్ 'బదిలీల ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలి' పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్



కల్హే ర్. 26.మార్చ్. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హే ర్ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ నేతృవంలో ఈరోజు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మ్యూచువల్, మరియు స్పౌస్ బదిలీలు నిర్వహించి ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని ముఖ్యమంత్రి సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డి ని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డిలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ భూములను కాజేశారు

**-నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి**

కల్హే ర్. 26 మార్చ్. ప్రజా జ్యోతి .



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు శాసనసభలో మాట్లాడుతూ బి అర్ ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ భూములను బీఆర్ఎస్ నేతలు కాజేశారని. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆరోపించారు. బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. 1954 కాసర ప్రకారం ప్రభుత్వ భూములుగా ఉన్న వాటిని బీఆర్ఎస్ నేతలు చేతివాటం ప్రదర్శించి పేరు మార్చుకున్నారని తెలిపారు. ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా, ప్రొసీడింగ్ లేకుండా. పంచనామ పత్రం లేకుండా తమ పేర్లపై 2020లో అప్పటి కంప్యూటర్ ఆపరేటర్లతో కుమ్మక్కై ప్రభుత్వానికి చెందిన భూములను తమ పేర్లపై మార్చుకున్నారని వివరించారు . తక్షణం ప్రభుత్వం దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారి నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని అట్టి భూములను బీద ప్రజలకు పంచేటట్లు చేయాలని చెప్పుకొచ్చారు

# గచ్చిబౌలి స్టేడియంలో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

**-పరిశీలించిన శివసేనారెడ్డి మహేష్ గౌడ్ రాగం నాగేందర్ యాదవ్**

శేరిలింగంపల్లి,మార్చ్ 26 (ప్రజాజ్యోతి):



స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహిస్తారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 27వ తేదీ గురువారం నుండి మూడు రోజులపాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల ఏర్పాట్లను శాప్ చైర్మన్ శివసేన రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు.

# వేవ్స్' కథనాల ప్రచురణలో అలలా ఉవ్వెత్తున ఎగసిపడండి..అక్షరాలా!

**-ప్రపంచ దృశ్య శ్రవణ వినోద ప్రధాన శిఖరాగ్ర సదస్సు ('వేవ్స్') 2025 కు మొదలైన ప్రసార మాధ్యమ ప్రతినిధుల నమోదు ప్రక్రియ**

**-ముంబయిలో మే నెల 1 నుంచి 4 మధ్య తొలి వేవ్స్ శిఖరాగ్ర సదస్సులో వినోదరంగం భవిష్యత్తు రూపురేఖల్ని గమనించండి**

Posted On: 26 MAR 2025 2:04PM by PIB Hyderabad




ప్రపంచ దృశ్య శ్రవణ వినోద ప్రధాన శిఖరాగ్ర సదస్సు ('వేవ్స్') 2025 ను ముంబయిలో మే నెల 1 నుంచి 4 తేదీల మధ్య నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ ప్రసార మాధ్యమాలు, వినోదం (ఎం అండ్ ఈ) పరిశ్రమలో కొత్త సంచలనాన్ని సృష్టించనుంది. సన్నాహక చర్యలు ఊపు అందుకుంటున్న క్రమంలో, ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమ కథనాలను, విశేషాంశాలను ప్రజలకు చేరవేయడానికి పత్రికా రచయితలు, ఫోటోగ్రాఫర్లు, కంటెంట్ సృజనకారులతోపాటు ప్రసార మాధ్యమాలకు చెందిన వృత్తి నిపుణులను ఆహ్వానిస్తూ వివిధ ప్రసార మాధ్యమాల ప్రతినిధుల నమోదు ప్రక్రియను మార్చి నెల 26 నుంచి ప్రారంభించారు. రానున్న కాలంలో భారత ఎం అండ్ ఈ రంగం పురోగతి రూపురేఖలను చాటిచెప్పే కథనాల ద్వారా సృజనశీలురిని ప్రపంచానికి పరిచయం చేయడానికి సిద్ధం అవ్వండి. మీరు ఈ కార్యక్రమాన్ని గురించి తెలిపే వార్తా మాలిక 'వేవ్స్' (అలలను) ఎగసిపడేటట్టు చేయగలదు సుమా.. అదీ... అక్షరాలా! మీకు పత్రికా రచన పట్ల, ప్రసార మాధ్యమ రంగం పట్ల, లేదా కథ చెప్పే కళ పట్ల తరగని మక్కువ ఉంటే.. మీరు ఒక విలేకరి, కెమెరామన్, లేదా కెమెరావుమన్ అయినా, లేక సామాజిక మాధ్యమ సంబంధిత వృత్తినిపుణుడో, నిపుణురాలో గాని అయితే.. అప్పుడు మీరు 'వేవ్స్ 2025 ' లో పాల్గొనకుండా ఉండలేరు! సంభాషణలో పాలుపంచుకోండి. పరిశ్రమ ప్రముఖుల అనుభవాల నుంచి కీలకాంశాల మెళకువల్ని ఒడిసిపట్టుకోండి. వర్ధమాన సృజనకారులు సరైన వేదికల మీద మెరిసేటట్లు మీరు మీ వంతుగా చేయూతను అందించండి. పరిశ్రమను చాలా దగ్గర నుంచి పరిశీలించగలగడానికీ, ప్రపంచ స్థాయి నెట్‌వర్కింగుకూ, ఎం అండ్ ఈ రంగంలో భూమి బద్దలయిపోయే తరహా సంచలనకారక ప్రయోగాల్ని ప్రత్యక్షంగా గమనించడానికీ సింహద్వారం నుంచి వేవ్స్ 2025 లోకి అడుగుపెట్టండి మరి.

# వివీరా హాస్పిటల్ దయ ఓల్డ్ ఏజ్ హెూం ఆధ్వర్యంలో ధర్మబిక్షం వర్ధంతి కార్యక్రమాలు

అబ్దుల్లాపూర్మెట్ మార్చి 26( ప్రజా జ్యోతి )




తెలంగాణ సాయుధ పోరాట యోధులు,నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ వర్ధంతి కార్యక్రమం వివిరా హాస్పటల్ సౌజన్యంతో హయత్ నగర్ లోని దయ ఓల్డ్ ఏజ్ హెూమ్ లో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.వివీర హాస్పటల్ చైర్మన్ మామునూరి ఉపేందర్ గౌడ్, దయ ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకురాలు మానస గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం కుమారుడు హైకోర్టు అడ్వకేట్ తెలంగాణ రాష్ట్ర గీత పనివాళ్ల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, నల్లగొండ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి మల్లేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ చదువుకోవాలని లక్ష్యంతో ఒక చేత్తో సాయం అడుగుతూ మరో చేత్తో సాయం అందించడంతో కొత్వాల్ రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి ఆయనకు ధర్మభిక్షమని పేరు పెట్టడం జరిగిందన్నారు. నల్లగొండలో చదువుకునే రోజుల్లో స్వాతంత్ర ఉద్యమంలో, సత్యాగ్రహంలో పాల్గొని జంతువులు కూడా ఉండలేని జైలలో కఠిన కారాగార శిక్ష అనుభవించారన్నారు. వివాహం చేసుకుంటే సమాజ సేవకు సమయం దొరకదని వివాహానికి సైతం దూరంగా ఉండి తన జీవితాన్ని మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారన్నారు. వరుసగా రెండుసార్లు నల్లగొండ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొంది నల్లగొండ జిల్లాను ఎరుపు రంగుగా మార్చారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన ఎన్నో పోరాటాల కొనసాగించారని, నేటితరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన అలుపెరుగని పోరాటాలు కొనసాగించారు అన్నారు. అనంతరం దయ ఓల్డ్ ఏజ్ హెూమ్ నిర్వాహకులు మానస, ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ హయత్ నగర్ లో వృద్ధుల కోసం దయ ఓల్డ్ ఏజ్ హెూమ్ ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. వృద్ధులకు అవసరమైన వైద్యాన్ని మందులను వారు హాస్పిటల్కు వెళ్లే అవసరం లేకుండానే వివీర హాస్పిటల్ చైర్మన్ మామునూరి ఉపేందర్ గౌడ్ వైద్య సదుపాయం కల్పిస్తున్నారన్నారు. వృద్ధులకు బీపీ షుగర్ వంటి వ్యాధులకు మందులను అందజేస్తూ వారిని వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులుగా కాకుండా తమ ఇంట్లో కుటుంబ సభ్యులుగా భావించి వారు ఒంటరి అనే భావనను మరచిపోయేలా వారిలో మానసిక సంతృప్తిని పెంచుతున్నామన్నారు. ఓల్డ్ ఏజ్ హెూమ్ లో వృద్ధులకు సేవ చేసుకునే అదృష్టం దక్కడం ఆత్మసంతృప్తినిచ్చిందన్నారు. వారిలో తమ తల్లిదండ్రులను చూసుకుంటూ దయ ఓల్డ్ ఏజ్ హెూం ను ముందుకు తీసుకువెళు న్నమన్నారు.ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ధర్మ బిక్షం మనవడు కిరణ్ కుమార్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరభద్రం గౌడ్, రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరు శేఖర్,వివీర హాస్పటల్ జిఎం నక్క రంజిత్ గౌడ్, డైరెక్టర్ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ ఏసీలు ఆవిష్కరించిన అకాయ్

ముషీరాబాద్, మార్చి 26 (ప్రజా జ్యోతి) :

టీవీలు, ఆడియో, వాషింగ్ మెషీన్లు, గృహోపకర ణాల్లో మంచి పేరున్న కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అకాయ్ ఇండియా తన తాజా శ్రేణి ఎయిర్ కండిషనర్లను విడుదల చేస్తున్నట్లు అకాయ్ ఇండియా సీఈఓ, ఎండీ అనురాగ్ శర్మ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా మూడు కొత్త సిరీస్ అకాయ్ సియాచిన్(హెవీ డ్యూటీ), అకాయ్ నీలగిరి(ఎకానమీ), అకాయ్ కాశ్మీర్(హాట్, కోల్డ్)లను అందిస్తోందన్నారు. వీటిలో అన్నీ మన దేశంలోని వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రూపొందాయన్నారు.



# రైతుల శ్రేయస్సే సహకార సంఘం లక్ష్యం





**- పిఏసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి**
**-రైతు వేదికలో సహకార సంఘం సర్వసభ్య సమావేశం**
**- రైతుల సేవలకై అందుబాటులోకి డ్రోన్ కెమెరాలు**
**- రైతు వేదిక ఆవరణలో డ్రోన్ కెమెరా ట్రయల్**

**యాచారం, మార్చి 26 (ప్రజాజ్యోతి):**

రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు సహకార సంఘం నిరంతరం తోడ్పాటును అందిస్తుందని పిఏసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రైతు వేదికలో పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సీఈవో నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు పలువురు రైతులు మాట్లాడారు. రైతులు తమ వ్యవసాయంలో మెరుగైన పద్ధతుల్ని అవలంబించేలా ఆధునిక పరికరాలు తక్కువ ధరలకే అందుబాటులో తెచ్చేలా ప్రయత్నం చేయాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం చైర్మన్ రాజేందర్ రెడ్డి మాట్లాడారు. సహకార సంఘం ద్వారా 1,765 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాలు రూ. 41,97,43,604 లు 1,793 మంది రైతులకు స్వల్పకాలిక రుణాలు రూ. 12,38,99,625లు సమకూర్చినట్లు పేర్కొన్నారు. రుణాలు పొందిన రైతులంతా సకాలంలో చెల్లించకపోవడంతో 100 శాతం రికవరీకి దూరమవుతుందని రైతులంతా సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. తీసుకున్న రైతులంతా సకాలంలో రుణాలు చెల్లించడం వల్లే కొత్త వారికి రుణాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. సహకార సంఘం ద్వారా వివిధ రకాల సేవలు అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. రైతుల అవసరాల దృష్ట్యా తమ పంటలకు మందులను పిచికారి చేసేందుకై డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తీసుకొచ్చేలా సన్నాహాలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు డ్రోన్ కెమెరాను ఆయన రైతు వేదిక ఆవరణలో ట్రయల్ చేశారు. రైతులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు మస్కు నరసింహ, అక్బర్, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప, మద్దెల శశికళ, ఇతర డైరెక్టర్లతోపాటు ఎంఏఓ రవినాథ్, లీగల్ సెక్షన్ ఆఫీసర్ డీఎల్ఎన్ రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తప్పనిసరి





**- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్**
**- సీసీ కెమెరాలు మరమ్మత్తులకు మాజీ సర్పంచ్ విరాళం**

**చేవెళ్ల మార్చి 26(ప్రజా జ్యోతి):**

గ్రామాలలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను సిఐ భూపాల్ శ్రీధర్ ప్రారంభించారు. గ్రామంలో గత రెండు సంవత్సరాల నుంచి సీసీ కెమెరాలు నిరుపయోగంగా ఉన్నాయని గ్రామస్తులు పోలీసులకు తెలుప పోలీసుల సూచన మేరకు గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ సహకారంతో సిసి కెమెరాలను రిపేర్ చేయించారు. సీసీ కెమెరాలు రిపేర్ కు సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ ను సిఐ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గ్రామాలలో నేర నియంత్రణ కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాను ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనదారులు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ ను తీసుకోవాలని వాహనానికి కచ్చితంగా ఇన్సూరెన్స్ చెప్పియాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాగిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ వార్డ్ సభ్యులు కావలి సత్యనారాయణ, చందనెల్లి అశోక్, చాకలి జంగయ్య, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 26(ప్రజా జ్యోతి)**




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..నియోజకవర్గంలో నెలకొన్న స్థానిక సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు..రానున్న రోజులలో నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

# 27న రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇఫ్తార్ విందు.

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వహీద్ తహేర్**

**కల్హేర్. 26.మార్చ్. ప్రజా జ్యోతి**



27వ తేదీ అనగా గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఇఫ్తార్ విందులో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం,మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నారాయణఖేడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వహీద్ తహేర్ అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈనెల 31వ తేదీన రంజాన్ ఉపవాస దీక్షలు పూర్తవుతుందున. ముస్లింల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని ముస్లింలు అధిక సంఖ్యలో ఇఫ్తార్ విందుతో పాటు భోజన కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఇఫ్తార్ విందులో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కూడా పాల్గొంటారన్నారు.

# నగరంలో ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచుల విస్తరణ



**ముషీరాబాద్, మార్చి 26 (ప్రజా జ్యోతి) :**

దేశంలోని ప్రముఖ కే-12 విద్యా సంస్థలలో ఒకటైన ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచుల విస్తరించడంలో భాగంగా హైదరాబాద్‌లో రెండు కొత్త అత్యాధునిక, ప్రపంచ స్థాయి సౌకర్యాలు గల క్యాంపస్‌లను ర్యాన్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మేడమ్ గ్రేస్ పింటో ప్రారంభించినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ర్యాన్ ఇంటర్నేషనల్ గ్రూప్ కొంపల్లి, గండి మైసమ్మ ప్రాంతాలలో రెండు కొత్త క్యాంపస్‌లను ప్రారంభించామన్నారు. జాతీయ విస్తరణ వ్యూహంలో ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఈ విస్తరణ, ఇప్పటికే నగరంలో కొండాపూర్, హబ్సిగూడ, మల్లాపూర్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ క్యాంపస్‌లను(నిర్వహించే పాఠశాలలు) కలిగి ఉన్న గ్రూపు యొక్క గణనీయమైన ఉనికిని బలపరుస్తుందన్నారు.

# యువత బెట్టింగ్ లతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

**– చేవెళ్ల బిజెపి మండల అధ్యక్షుడు అత్తేలి అనంత్ రెడ్డి**

**చేవెళ్ల మార్చి 26(ప్రజా జ్యోతి):**



యువత బెట్టింగ్ వ్యసనంతో జీవితాలు నాశనం చేసుకోవద్దని బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రస్తుతం యువత బెట్టింగ్ వ్యసనానికి గురవుతుండడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇప్పటికీ లోన్ యాప్ కారణంగా ఎంతోమంది యువకులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. క్రికెట్ బెట్టింగ్ జోలికి యువత వెళ్లొద్దని నేరుగా గాని ఆన్లైన్లో గాని బెట్టింగ్ పాల్పడడం ప్రభుత్వం నిషేదించింది అన్నారు. బెట్టింగ్ పాల్పడుతున్నట్లు తెలిస్తే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత బెట్టింగ్ వ్యసనానికి లోనై జీవితాలను పాడు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తన ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యసనాలకు లోనైతే వెంటనే అప్రమత్తమై వాటికి దూరంగా ఉండాలన్నారు. క్రికెట్ మ్యాచ్లను వినోదం కోసమే చూడాలి తప్ప విషాదం కోసం కాదన్నారు.

# చేవెళ్ళ మున్సిపల్ లో మరో 4గ్రామాలు విలీనం

**– కందాడ, పలుగుట్ట, మల్లారెడ్డి గూడ, పామెన 4గ్రామాలు విలీనం**

**– అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**




**చేవెళ్ల మార్చి 26 (ప్రజా జ్యోతి):**

8 గ్రామాలతో ఏర్పాటు చేసిన చేవెళ్ల మున్సిపాలిటీలో మరో నాలుగు గ్రామాలను విలీనం చేస్తున్నట్లు అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. 2024 డిసెంబర్ 20న చేవెళ్లను 12 గ్రామాలతో కలిపి మున్సిపాలిటీగా ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కొన్ని గ్రామాల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో 8 గ్రామాలతోనె మున్సిపల్ గా ప్రకటించారు. మొదట 12 గ్రామాలు ప్రకటించి 8 గ్రామాలకు పరిమితం చేయడం పట్ల భౌగోళికంగా దగ్గరగా ఉన్న కందాడ, పలుగుట్ట, మల్లారెడ్డి గూడ, పామేనా నాలుగు గ్రామాలను మున్సిపల్ లో కల్పకపోవడం పట్ల రాజకీయంగా పలు రకాల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో నాలుగు గ్రామాలను కలపాలని జిల్లా కలెక్టర్ కు పలువురు వినతులు పంపగా బుధవారం అసెంబ్లీలో ఆమోదించారు. దీంతో చేవెళ్లతో సహా దేవుని ఎర్రవల్లి, ఊరెల్ల, రామన్నగూడ, ఇబ్రహీంపల్లి, దామరగిద్ద, కేసారం, మల్కాపూర్, పామేన, మల్లారెడ్డి గూడా, పలుగుట్ట, కందవాడ మొత్తం 12 గ్రామాలతో చేవెళ్ళను మున్సిపాలిటీగా ప్రకటించారు.

# ధరణి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలి




**–జిల్లా అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి**

**శామీర్ పేట్, మార్చి 26,(ప్రజాజ్యోతి)**

మూడుచింతలపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయెందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను వివిధ సెక్షన్ ల పని తీరును పరిశీలించారు. ధరణి పెండింగ్ ఫైల్స్ పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్ ఫైల్స్ ను వెంటనే పూర్తి చేయాలని, అధికారులు సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కుల ధ్రువీకరణ, జనన ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన చేయాలనీ సూచించారు. భూముల రిజిస్ట్రేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని గదులను తిరుగుతూ పలు సూచనలు ఇచ్చారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మాసిటీ రద్దుకై పాదయాత్రను జయప్రదం చేయాలి

**– సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ**

**– సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య**

**– నేడు మేడిపల్లి నుంచి కలెక్టరేట్ వరకు పాదయాత్ర**

**– ప్రారంభానికి రానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**– రైతులకు ఎకరాకు 500 గజాల ఇంటి స్థలం ఇవ్వాలి**

**యాచారం, మార్చి 26 (ప్రజాజ్యోతి):**



ఫార్మాసిటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు, రేపు మేడిపల్లి నుంచి చలో కలెక్టరేట్కు నిర్వహించనున్న పాదయాత్రను రైతులు జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం కుర్మిద్దలో జీపు యాత్రలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ పాదయాత్ర ప్రారంభానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రానున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీనీ రద్దు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకొని రైతుల పక్షాన అండగా నిలవాలని కోరారు. రైతుల వద్ద బలవంతంగా భూసేకరణ చేసి అడ్డికి పావు సేరు డబ్బులు ఇచ్చిందని అన్నారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులందరికీ ఒక ఎకరాకి 500 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో పాటు 2013 భూ సేకరణ చట్టం వర్తింపచేయాలని కోరారు. ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ సౌకర్యాలు వర్తింపజేయాలన్నారు. ఈనెల 27, 28న పాదయాత్ర జయప్రదం కోసం ఫార్మా రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏ జంగయ్య, చందు నాయక్, మండల కమిటీ సభ్యులు దంతుకు పెద్దయ్య, కావలి జగన్, లాజర్, విప్లవ్ కుమార్, గడ్డం కుమార్, సురేష్, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారిని ఆపద్బాంధవులు మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ : బిఆర్ఎస్ నాయకులు

**కుత్బుల్లాపూర్ మార్చ్ 26(ప్రజా జ్యోతి)**



గాజుల రామారం డివిజన్ బాలయ్య నగర్ ప్రాంతానికి చెందిన కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (36), రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (48) లు గత రెండు రోజుల క్రితం వారి ఆరోగ్య పరిస్థితిపై కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆశ్రయించగా వారి ఆర్థిక పరిస్థితి, ఆరోగ్య పరిస్థితిపై చలించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక శ్రద్ధతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొరవర నర్సమ్మ భర్త బాసప్ప (2,00,000/-), రంగారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన కేశవ్ పట్ల అరులప్ప తండ్రి జోసెఫ్ (2,00,000/-) లకు ఎల్ఓసీ మంజూరు చేయించగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ల ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిచ్చేది, ఆరోగ్య భరోసానిచ్చేది సీఎం సహాయనిధి అని, నిరుపేదల ఆరోగ్య బాగోగులకై చలించే మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పేదల అరోగ్యపరిస్థితిపై ఎప్పుడూ ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, బాలయ్య నగర్ కాలనీ వెల్ఫేర్ అధ్యక్షులు నగేష్, సీనియర్ నాయకులు ఓంకార్ రెడ్డి, సుధాకర్, అఖిల్, రాజు, కె.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు






-జిల్లా అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి , మార్చ్ 26 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి, మహాత్మా జ్యోతిబా పూలె మహనీయుల జయంతి ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ , షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ , వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకునేందుకు వీలుగా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజలు, విద్యార్థులను భాగస్వాములను చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ వెల్లడించారు. మహనీయుల జీవన మార్గం, త్యాగాలను నేటి తరం తెలుసుకునేలా ప్రజలు, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. వివిధ సంఘాల సంఘాల ప్రతినిధులు సమావేశంలో తమ సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలోడి డి సాంఘీక సంక్షేమశాఖ అధికారి ,అఖిలేష్ రెడ్డి ,వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్ , ఈ డి ఎస్ సి కార్పోరేషన్ రామాచారి ,ఎస్ సి ,ఎస్ టి , బి సి సంఘాల నాయకులు , వివిధ సంఘ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాట కేంద్రంలో మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 26( ప్రజా జ్యోతి )




అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ త్రీ భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్న మహిళలకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు వాసవి క్లబ్ హైదరాబాద్ వారి సహకారంతో చిరుకానుక అందజేశారు. బుధవారం ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటేశ్వరరావు గౌరీశెట్టి, మరో అతిథి లక్ష్మీనారాయణ పెండ్యాల విచ్చేయగా వాసవి క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతుల దయాకర్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ పబ్బ, ట్రెజర్ ప్రదీప్ కుమార్,ఆధ్వర్యంలో వస్త్ర దానం,స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, ఇనుప బెంచ్ లను,టేబుల్ లను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ నేటి రోజుల్లో డబ్బు ఎంత ఉన్నా సేవ చేసే గుణం తక్కువ మందిలో ఉంటుందని, అలాంటి కొందరిలో వాసవి క్లబ్ హైదరాబాద్ వారు ముందు వరసలో ఉంటారన్నారు. అడిగిన వెంటనే మహిళలకు చీరల పంపిణీకి, విద్యార్థులకు నోటుబుక్స్ టేబుల్స్ అందించేందుకు ముందుకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. పేదవారు మీ సేవను ఎప్పటికీ గుర్తించుకుంటారని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గుడిసెలు వేసుకున్న పేదలకు మంచినీటి సౌకర్యం కోసం వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి విజ్ఞప్తిని అందుకొని 5000 లీటర్ల మంచినీటి ట్యాంకు ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చిన వాసవి క్లబ్ వారికి కృతజ్ఞతలు అని, వాటర్ ట్యాంక్ పై వాసవి క్లబ్ హైదరాబాద్ అని పేరు వ్రాయించి పేద ప్రజలు నీరు తీసుకొని వెళ్లే ప్రతిసారి వాసవి క్లబ్ చేసిన సహాయం పేదలకు గుర్తుకొస్తుంది అన్నారు. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ బ్రతుకుతెరువు కోసం హైదరాబాదుకు వచ్చి సొంత ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ అదే చెల్లించలేక గుడిసెలు వేసుకొని ఎన్నో కష్టాలు అనుభవిస్తున్న పేదలకు తమ వంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చిన వాసవి క్లబ్ వారికి కృతజ్ఞతలని, అలాగే విద్యార్థులకు చదువుకునేందుకు ఇనుప బెంచీలు, లాంగ్ నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ వాసవి క్లబ్ వారి సహకారం పేద ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మధు వెంపటి, కో కన్వీనర్ రాజేశ్వరరావు ప్రొద్దుటూరు, ప్రాజెక్టు చైర్మన్ శ్రీనివాసరావు, ప్రాజెక్టు చైర్మన్ హరీష్ కుమార్, ప్రాజెక్ట్ కో చైర్మన్ హరీష్ కుమార్ అల్లాడి, వెంకటేష్ రాజ్ కూన, ఏఐటియుసి నాయకులు,మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, కేతరాజు నరసింహ, సైదులు ముదిరాజ్, మహిళా సమాఖ్య నాయకురాళ్లు వట్టినవనీత, కాటి అరుణ, భూ పోరాటంలో పాల్గొంటున్న మహిళలు, స్కూల్ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి తరానికి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం ఆదర్శప్రాయులు

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 26 (ప్రజాజ్యోతి)



తెలంగాణ సాయుధ పోరాటాల యోధుడు,మాజీ పార్లమెంట్ సభ్యులు, నిరంతరం ప్రజాసేవకుడు, విప్లవ నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం14వ వర్ధంతి సందర్భంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలోని ఆయన విగ్రహం దగ్గర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు, ఈ సందర్భంగా కామ్రేడ్ ధర్మ బిక్షం అందించిన సేవలను ఆయన పోరాట స్ఫూర్తిని వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ,సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్, అజ్మీరా హరి సింగ్ నాయక్,ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, ధూపం నిరంజన్, సైదులు ముదిరాజ్, పొన్నాల యాదగిరి, సాయిలు, మధు, మంగళపల్లి రవి,రమేష్ నాయక్, వట్టి నవనీత, అరుణ, చందన, సుజాత, నరసింగం సుధాకర్ ప్రియా, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య

- జాన్ వెస్లీని అరెస్టు చేయడం హేయమైన చర్య
- రామోజీ ఫిలింసిటీలో సిపిఎం నేతల అరెస్ట్
- యాచారం పిఎస్ కు సిపిఎం నాయకుల తరలింపు

యాచారం, మార్చి 26 (ప్రజాజ్యోతి):



అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను నిర్భంధించలేరని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. బుధవారం రామోజీ ఫిలిం సిటీలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి పి యాదయ్య, ఇతర నాయకులను అరెస్టు చేసిన నేపథ్యంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామేల్ జిల్లా కమిటీ సభ్యులు కిసరి నర్సిరెడ్డి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ కారత్ ఇతర నాయకుల్ని అరెస్టు చేసి యాచారం పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్ట్ అయిన వారిని అంజయ్య కలిసి సంఘీభావాన్ని ప్రకటించారు. సామెల్ అంజయ్య మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు అక్రమంగా ఆక్రమించుకున్న రామోజీ రావు యాజమాన్యాన్ని అరెస్టు చెయ్యకుండా పేదలకు అండగా నిలిచిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీనీ ఇతర నాయకుల్ని అరెస్టు చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇండ్ల స్థలాల్లో పేదలు ఇండ్లు కట్టనివ్వకుండ పేద ప్రజలను ఇబ్బంది గురి చేస్తున్నారనీ ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుక పోయిన పట్టించు కోక పోవడం వలన సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు వారికి ఇచ్చిన ఇండ్ల స్థలాల్లోకి వెళ్లారని దీంతో అక్రమ అరెస్టులకు పాల్పడడం హేయమైన చర్య అని ఇళ్ల స్థలాల లబ్ధిదారులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు బీజేపీ నాయకుల పర్యటన, శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు



కుత్బుల్లాపూర్ మార్చ్ 26(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి నల్గొండ జిల్లా చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామరం డివిజన్ కార్పొరేటర్ పెద్దలు శ్రీ రావుల శేషగిరి , కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్ గాజులరామరం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత , ఓబీసీ మోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ బాలకృష్ణ కుత్బుల్లాపూర్ సీనియర్ లీడర్ బోర్వెల్ నరసింహ పాల్గొనడం జరిగింది.

## యూసుఫ్ పూర్ గ్రామ రైతులకు తీరనున్న ప్రయాణ కష్టాలు



రాయికోడ్ మార్చి 26 (ప్రజా జ్యోతి)

మెటల్ రోడ్ల నిర్మాణం తో ప్రయాణికులకు ఇబ్బందులు తీరుతాయని నల్లంపల్లి సొసైటీ సభ్యుడు రమేష్ కుమార్ పాటిల్ అన్నారు. మండలం లోని యూసుఫ్ పూర్ గ్రామం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మెటల్ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏళ్లుగా బురద దారులతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్నీ రాష్ట్ర వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి దామోదర రాజానర్సింహా దృష్టికి తీసుకువెళ్ళమన్నారు. రూ. కోటి నిధులతో మెటల్ రోడ్ నిర్మాణ పనులు మంజూరు చేశారన్నారు. రోడ్ల నిర్మాణం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిదన్నారు. అందులో భాగంగా మంత్రి ఆదేశాలతో రోడ్ ల నిర్మాణాలు శరవేగంగా చేపట్టినట్లు తెలిపారు. మెటల్ రోడ్ నిర్మాణంతో రాయికోడ్, కప్పాడ్, ధర్మపూర్ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు ఆ మార్గాల్లో పొలం పనులకు వెళ్లే రైతుల ఇబ్బందులు తీరుతాయన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, భద్రప్ప, సంజీవయ్య, మాజీ సర్పంచ్ ఖాజా మియా, మొగులయ్య, కుమార్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# డా. దాసరి వెంకట రమణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

**– ఆనందం' అనే కథల పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు**

చేవెళ్ల మార్చి 26(ప్రజా జ్యోతి):

చేవెళ్ల సబ్ రిజిస్ట్రర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డా. దాసరి వెంకట రమణ 2014లో తన 'ఆనందం' అనే కథల పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. ఈ మేరకు పురస్కారానికి సంబంధించి డా. వెంకట రమణ పత్రిక ప్రకటన విడుదల చేశారు. 'ఆనందం' కథల సంపుటిని షోలాపూర్ కు చెందిన బుధారం రేణుక 'ఆనంద' పేరున మరాఠీ లోనికి అనువాదం చేశారు. అందులోని 'ఆనంద' అనే మొదటి కథను మహారాష్ట్రలోని సోలాపూర్ యూనివర్సిటీ లో బిఏ డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పాఠ్యాంశంగా తీసుకున్నారు. సులక్షణుడు అనే వ్యక్తి పల్లెటూళ్ళో మగ్గం నేస్తూ, తన భార్యా బిడ్డలతో ఆనందంగా, ప్రశాంతంగా జీవిస్తుంటాడు. అతని మామ ధనంజయుడు తనతో నగరంకు వచ్చి ఏదైనా వ్యాపారం చేసుకోమంటాడు. దానికి సులక్షణుడు 'మనిషికి ధన సంపాదన కాదు ఆనందంగా జీవించడమే ముఖ్యం' అనగా, అతని మామ, డబ్బు సంపాదించడం చేతకాని ప్రతివాదూ ఇలాగే మాట్లాడతాడు అనడంతో సులక్షణుడు పౌరుషంగా నగరం చేరి, తన తెలివి తేటలతో మామను మించి సంపాదించి, ఆ ఆస్తి తృణప్రాయంగా మామ పరం చేసి, తాను తిరిగి పల్లెటూరు చేరుతాడు. ఆచరణీయం కాని ఆదర్శాలు ఆకర్షించవు. మనిషికి ధనంపట్ల మోజు, ఆశ అనేవి చాలా సహజం. ఆ రెండూ శృతి మించినపుడు మనిషిని ఆనందానికి దూరం చేస్తాయి. జీవితంలో నిజమైన సుఖం అంటే ఏమిటి? ఆనందం అంటే ఏమిటి? అని ఈ కథ చర్చిస్తుంది. ఈ 'ఆనందం' పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడెమీ ఈ మధ్యనే 24 భారతీయ భాషలలో అనువాదం చేయడానికి నిర్ణయించి, ముందుగా పారనంది నిర్మల హిందీలో అనువాదం పూర్తి చేయించి ప్రచురించారు. గతంలో మహారాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తక నిర్మాణ పాఠ్య ప్రణాళిక పరిశోధన సంస్థ డా. దాసరి వెంకటరమణ



'వేగుచుక్క' అనే కథను యువభారతి పన్నెండో తరగతి పుస్తకంలోనూ 'పల్లెకు పోదాం' అనే కథను బాలభారతి ఎనిమిదో తరగతి పుస్తకంలోనూ, చేర్చారు. డా. దాసరి వెంకటరమణ ఈ మధ్యే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'చందమామ కథలు వ్యక్తిత్వ వికాసం' అంశంపై పీ. హెచ్.డీ చేసి, డాక్టరేట్ పట్టా పుచ్చుకున్నారు. వీరి మరో పుస్తకం 'అమ్మమనసు' తెలుగు యూనివర్సిటీ అవార్డు పొందింది. ఇప్పటి వరకు దాదాపు ఇరవై వేల కాపీలు అమ్ముడు పోయింది. 'మా కే మన్' పేరున హిందీ లోనికి అనువాదం అయ్యింది. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటులో పనిచేసే డా. దాసరి వెంకట రమణ స్థిరాస్తి కొనుగోలు చేసే ప్రజల ఉపయోగం నిమిత్తం, రచన దర్శకత్వం వహించిన 'జాగ్రత్త... స్థిరాస్తి కొనేముందు' అనే షార్ట్ ఫిల్మ్ స్థిరాస్తి కొనుగోలు చేసేముందు ప్రజానీకం తీసుకోవాల్సిన అనేక జాగ్రత్తలను చెబుతుంది. పదిహేను నిముషాల వుండే ఈ షార్ట్ ఫిల్మ్ తెలంగాణా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్ అధికారిక వెబ్ సైట్ లోనూ, జాగ్రత్త షార్టఫిల్మ్ అని టైప్ చేసి యూ ట్యూబ్ లోనూ చూడవచ్చు. మీ మొబైల్ లో టీ.రిజిస్ట్రేషన్ అనే యాప్ డౌన్లోడ్ చేసుకొని, డిపార్టుమెంటు ఇన్ఫర్మేషన్ అనే వింగ్ లో చూస్తే షార్ట్ మూవీ జాగ్రత్త అని కనిపిస్తుంది. ఒక్క యూట్యూబ్ లో ఈ వీడియోను ఇప్పటి వరకు దాదాపు 17 లక్షల మందికి పైగా వీక్షించారు.

# ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక



**– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**– మల్కాపూర్ లో సయ్యద్ ఇక్రముద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

చేవెళ్ళ మార్చి 26(ప్రజా జ్యోతి):

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మల్కాపూర్ గ్రామంలో సయ్యద్ ఇక్రముద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు గ్రామ మాజీ సర్పంచ్ శివా రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. ముస్లిం సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దశలవారీగా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, గుడిపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మల్గారి వైభవ్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి, సునుగంటి శ్రీకాంత్ ముదిరాజ్, ముడిమ్యాల పిఏసిఎస్ డైరెక్టర్ చామంతి శివరాజ్, ఇంద్రసేనరెడ్డి, మల్కాపూర్ మాజీ ఉపసర్పంచ్ సయ్యద్ జాఫర్, సయ్యద్ మోసిన్, సయ్యద్ సద్దాం, సయ్యద్ మజార్, సయ్యద్ సాజిత్, సయ్యద్ మాజీద్, సయ్యద్ హలీం, సయ్యద్ కరీం సయ్యద్ జాకర్, సయ్యద్ ఉమర్, సయ్యద్ హాజీ, సయ్యద్ హస్సాం, మమ్మద్ జమీల్, గండు సుదర్శన్ గండు నాగేష్ చామంతి అనుమంతు, చామంతి యాదగిరి, జి ప్రవీణ్, డి. కుమార్, సి ఆటోమల్లేష్ సి. రాములు, జి. శాంతి కుమార్, జి. అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



# నవోదయ ఫలితాల్లో యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విజయకేతనం

- యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజు
- నవోదయ విద్యాలయాల్లో సీట్లు సాధించిన 14 మంది విద్యార్థులు
- ఆరేళ్లుగా విజయకేతనం దిశగా కోచింగ్ సెంటర్
- విద్యార్థుల భవిష్యత్తును చక్కదిద్దడమే కోచింగ్ సెంటర్ లక్ష్యం
- టీచర్ల ఉత్తమ బోధన వల్లే విద్యార్థుల మెరుగైన ఫలితాలు



**యాచారం, మార్చి 26 (ప్రజాజ్యోతి):** ద

నవోదయ విద్యాలయ విడుదల చేసిన ఫలితాల్లో నియోజకవర్గ కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి మొత్తం 14 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. నవోదయ విద్యాలయాలకు ఎంపికై సీట్లు సాధించిన 14 మంది విద్యార్థుల్ని బుధవారం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజు ఘనంగా సన్మానించి అభినందించారు. ఎం.అక్షర, మైతిలి, శ్రీలక్ష్మీప్రియ, లాస్య, తేజశ్రీ, యష్విత, సాయిప్రణవి, కె.అక్షర, రోహన్ కుమార్, శ్రీకర్, సాయిచరణ్, అశ్విన్, అనిరుద్, కుషాల్ కుమార్ సీట్లు సాధించిన వారిలో ఉన్నారని పేర్కొన్నారు. టీచర్ల ఉత్తమ బోధన వల్లే విద్యార్థులకు మెరుగైన ఫలితాలను సాధించేలా చేశాయని చెప్పారు. అంకిత భావం కలిగిన టీచర్లచే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ పనిచేస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. చిన్నపిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే విధంగా విద్యాభోధన కొనసాగుతుందని ఆయన వివరించారు. విద్యార్థులు మరింతగా కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది నవోదయ, సైనిక్ తరగతులు జూన్ మొదటి వారం నుండి ప్రారంభవుతాయని వివరాలకు 6302224279, 8885481117 సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు ధనంజయ్, విష్ణు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి





- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- జిల్లాలో 128 సెంటర్ల ద్వారా లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ఏర్పాట్లు
- ఏ గ్రేడ్ రకానికి రూ.2320 సన్న వరికి రూ.500 అదనం

**వికారాబాద్ ప్రతినిధి మార్చి 26(ప్రజా జ్యోతి):**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25 రబి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ తన ఛాంబర్ నందు రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. రబీ వరి కొనుగోలు ప్రణాళిక ప్రకారం ముందస్తు చర్యలు తీసుకోవాలని, మిల్లులకు తేమ లేకుండా నాణ్యమైన వరి ధాన్యాన్ని తరలించే విధంగా రైతులు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవలసిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. జిల్లా లో 128 వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ధరలు, తేమశాతం తదితర వివరాలు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం దగ్గర క్లీనింగ్ మిషన్, తేమ శాతం కొలిచే పరికరాలు, త్రాగునీరు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు. గన్ని బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం దగ్గర ఎ ఇ ఓ లు ఇచ్చే టోకెన్ల ప్రకారము రైతులు వారి వరి దాన్యం తీసుకురావాలని, జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మద్దత్తు ధర ఎ గ్రేడ్ రూ.2320 లు, సన్న రకానికి అదనంగా క్వింటాళు కు రు. 500 లు బోనస్ ఇవ్వడం జరుగుతుందని, సాదారణ రూ. 2300 లు ప్రతి క్వింటాలకు ఉంటుందని అన్నారు. టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని, రైతులు వారి ఆధార్ కార్డును నమోదు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర రెవిన్యూ, పోలీస్, సివిల్ సప్లై సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం టోకెన్లు ఇచ్చి సెంటర్ లకు ధాన్యం వచ్చే విదంగా చూడాలని రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా వరి కొనుగోలు జరగాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు సిద్ధం చేయాలన్నారు. 128 సెంటర్లలో ,జిల్లాలో ఒక లక్ష టన్నుల వరి ధాన్యం సేకరించే ప్రణాళిక పెట్టుకున్నట్లు తెలిపారు.అలాగే గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని, మిగతా బ్యాగులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా విషయంలో రైతులు నష్టపోకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి. యస్.ఓ మోహన్ బాబు, డి. యం. సివిల్ సప్లై వెంకటేశ్వర్లు , వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, ఆర్ టీ ఎ వెంకట్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్ మోహన్ కృష్ణ, ఏజెన్సి తదితరులు పాల్గొన్నారు.

# ఎచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ సమస్యపై బీజేపీ నాయకుల



**కుత్బుల్లాపూర్ మార్చ్ 26(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి ఎచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ లో డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు తెలియజేయడంతో ఎచ్.ఏ.ఎల్ రాఘవేంద్ర కాలనీ వాసులను కలిసి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను కాలనీ వాసులను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు,ప్రధాన కార్యదర్శి తోకల నగేష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,రాజేశ్వర్ షేటు,శంకరయ్య షేటు,కె.శంకరయ్య,బాలరాజు,శివ శంకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,జాన్,రాకేశ్,ప్రభాకర్ రెడ్డి,132 బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,ప్రసాద్ శర్మ,పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు విడుదల

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ ప్రతినిధి, మార్చి 26(ప్రజా జ్యోతి):**



తెలంగాణ ప్రజా ప్రభుత్వం ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఇందిరా మహిళా శక్తి పథకం అమలు చేస్తూ మహిళా అభ్యునతికి అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతి జైన్ తెలిపారు. అందులో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తుంది. వికారాబాద్ జిల్లా లో మొత్తం 10805 సంఘాలకు గాను ఏప్రిల్ 2024 నుండి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి మరియు స్త్రీ నిధి ఋణాలకు రూ.20.35 కోట్ల రూపాయలు మంజూరి చేయడం జరిగిందన్నారు. దీనికి మహిళా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తపరుస్తూ తెలంగాణా ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) కి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. అదేవిధంగా మహిళా సంఘాల అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను కలిసిన మారుతీ కిరణ్ బూనేటి



**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి):**
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను బుధవారం బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను తో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను వారితో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలియజేశారు. ఇప్పటికే ప్రజలు బిఆర్ఎస్ కి రెండుసార్లు, కాంగ్రెస్‌కు ఒకసారి అవకాశమిచ్చిన తర్వాత, ఇప్పుడు భాజపాను ఒక బలమైన ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు అని అన్నారు. ఇటీవల రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపు సాధించడమే ప్రజలు భాజపాపై చూపిస్తున్న విశ్వాసానికి స్పష్టమైన సంకేతం అని అన్నారు.

## కోణాపూర్ లో ఘనంగా బోనాల జాతర ఉత్సవాలు

-గ్రామాన్ని చల్లంగా చూడాలంటూ వేడుకోలు
-గ్రామదేవతలకు నైవేద్యాలు సమర్పించిన మహిళ భక్తులు



**తాండూర్ మార్చి 26 ప్రజా జ్యోతి :-**
వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చెన్గేష్ పూర్ అనుబంధ గ్రామం కోణాపూర్ లో బుధవారం బోనమ్మ, పోచమ్మ దేవతల బోనాల జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇట్టి జాతర ఉత్సవాలకు మహిళా భక్తులు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామదేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామాన్ని అన్ని విధాల చల్లగా చూడాలంటూ గ్రామ దేవతలకు వేడుకున్నట్లు చెప్పారు. ఈ వేడుకలలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజు గౌడ్, రంగం పల్లి వెంకటేష్, ఆర్ వెంకటయ్య,, ఆశప్ప గ్రాస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ ఎమ్మార్వో కలిసిన వివిధ సంఘాల నాయకులు

**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి):**



పరిగి మండల డిప్యూటీ ఎమ్మార్వో నూతన బాధ్యతలు తీసుకున్న అనిల్ ను మండల ఉపాధ్యాయుల తోపాటు వివిధ సంఘాల నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సాలెటి, వెంకటయ్య, దోమ మండల ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దోర్నాలపల్లి శ్రీనివాస్, మంచన్పల్లి శ్రీనివాస్, వెంకటయ్య, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో గాడి తప్పిని డ్రైనేజీ వ్యవస్థ..!





- రోడ్డుపై పారుతున్న మురుగు నీరు
- పారిశుద్ధ్యమా.. నీ జాడెక్కడ..?

**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి):**
పరిగి మండలం కాళ్లపూర్ గ్రామలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంతో గ్రామంలో వాడలో మురుగునీరు రోడ్డు పై ప్రవహిస్తుంది. రోడ్లపైకి మురికి నీరు వస్తున్న, ఎవరు పట్టించుకోకపోవడంలేదని వారి పనితీరు కు నిదర్శనంగా అని గ్రామపంచాయతీ అధికారికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని దోమల బెడద చాలా ఎక్కువగా ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ముందు రోడ్లు బురద మయమయ్యాయి అని దీంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ గాడి తప్పడం తో ప్రజలు అనారోగ్యంతో, దోమల బెడదతో సతమతమై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ నానా తంటాలు పడుతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపైకి మురికి నీరు వస్తున్న, అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరు కు నిదర్శనంగా మారింది.

# మైనింగ్ శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగికి గాయాలు

-గౌతాపూర్ పోలీసులకు ఫిర్యాదు
-డ్రైవర్ పై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

**తాండూర్ మార్చి 26ప్రజా జ్యోతి :-**
తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామ శివారులోని చెక్ పోస్ట్ వద్ద ఈనెల 24న అర్ధరాత్రి సమయంలో మైనింగ్ శాఖ కాంటాక్ట్ ఉద్యోగి సూర్యకాంత్ రెడ్డి రాయల్టీ ని పరిశీలించే క్రమంలో చించోలి తాలూక కిష్టాపూర్ కు చెందిన లారీ డ్రైవర్ జాదవ్ సునీల్ లారీ నంబర్ ఏపీ12వి0152 గల లారీని అజాగ్రతతో నడుపుతూ ముందుకు వెళ్లడం మైనింగ్ శాఖ ఉద్యోగికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంద. కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తూర్పు సూర్యకాంత్ రెడ్డి అనే ఉద్యోగి లారీ డ్రైవర్ డోర్ తీయాలంటూ డోర్ పైకి ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాంట్రాక్టు ఉద్యోగి కిందపడి గాయాలకు గురైనట్లు ఎస్సై వివరించారు. ఇట్టి విషయంపై కాంట్రాక్టు ఉద్యోగి పోలీస్ లకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు లారీని సీజ్ చేసి నిందితుడు జాదవ్ సునీల్ ను బుధవారం రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పర్చగా కేసును పరిశీలించిన న్యాయస్థానం డ్రైవర్ ను రిమాండ్ కు తరలించాల్సిందిగా ఆదేశించినట్లు చెప్పారు.





# బషీరాబాద్ మండలం బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోంశెట్టి జగదీష్

-బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్
-సిద్ధార్థ గౌడ్
-బీసీ సామాజిక ఉద్యమం ప్రతి గడపగడపకు చేరాలి
-జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**బషీరాబాద్ మార్చి 26 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలం బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా జీవన్గి గ్రామానికి చెందిన సోంశెట్టి జగదీశ్వర్, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ గా సిద్ధార్థ గౌడ్ ను బుధవారం రోజు తాండూర్ లో నిర్వహించిన బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూర్ రాజ్ కుమార్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, బషీరాబాద్ మండల అధ్యక్షుడు నరేంద్ ముదిరాజ్ చేతుల మీదగా నియామకపత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంలో సోంశెట్టి జగదీష్ మాట్లాడుతూ బషీరాబాద్ మండల్ బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు జాతీయ కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర నాయకులకు మండల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు బీసీల అభ్యున్నత కోసం పోరాటం కొనసాగిస్తునని, నా మీద నమ్మకంతో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించినందుకు నా వంతు బీసీ సామాజిక వర్గానికి సాయి శక్తులుగా పనిచేస్తానని పేర్కొన్నారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ కృష్ణయ్య మొదలుపెట్టిన సామాజిక ఉద్యమం ప్రతి గడపగడపకు చేరి బహుజన వర్గాలలో రాజ్యాధికారం ఆకాంక్షను రగిలించి రాబోయే రోజుల్లో రాజ్యాధికాలని సాధిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకూర్ బషీరాబాద్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు నరేందర్ ముదిరాజ్, యలల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ చారి, బషీరాబాద్ మండల మహిళా అధ్యక్షురాలు వీరమని, దేవనూర్ మాజీ సర్పంచ్ ఆకుల శివకుమార్, గోనూర్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# తుంకుల గడ్డలో పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లను అధికారులు అడ్డుకోవడం సమంజసం కాదు..

**– సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య**

**పరిగి, మార్చి 26 (ప్రజాజ్యోతి):**



పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల గడ్డలో పేదలు స్వయంగా నిర్మించుకున్న ఇండ్ల నిర్మాణాలను అడ్డుకోరాదని, ఇప్పటికే నిర్మించుకున్న ఇండ్లకు ఇంటినెంబర్లు, విద్యుత్, త్రాగు నీటి కనెక్షన్స్ వెంటనే ఇవ్వాలని నేడు సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పరిగి నేడు పరిగి తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ... తుంకుల గడ్డలో 2005 సంవత్సరములో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాల ఇచ్చి అధికారికంగా సర్టిఫికెట్స్ కూడా ఇచ్చారని, అప్పటి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, పొన్నాల లక్ష్మయ్య శంకుస్థాపన కూడా చేయడం జరిగిందని, కానీ కొంతమంది పేదలు ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇల్లు నిర్మించుకోలేదని అన్నారు. మరికొందరు పేదలు అనేక సంవత్సరం నుండి అక్కడే నివాసమంటూ ఈ మధ్యకాలంలో కొందరు కొత్తగా ఇల్లు నిర్మించుకున్నారని మరికొంతమంది ఇళ్లు నిర్మించుకుంటున్నారని అన్నారు. కానీ పరిగి తహసీల్దార్ ఈ నిర్మాణలు అక్రమం అని ఇండ్ల నిర్మించుకోకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. దీనిని నిరసిస్తూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నేడు పేదలు పరిగి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తుంకుల గడ్డలో ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడానికి తహసీల్దార్ ని ప్రశ్నించగా పరిగి ఎమ్మెల్యే స్వయంగా ఇల్లు నిర్మించుకోకుండా చూడలని చెప్పడం వల్ల నేను అడ్డుకుంటున్నని అంతే తప్ప నాకు ఎవరిపైన కక్ష్య లేదని అని అన్నారు. ప్రభుత్వలే పట్టా సర్టిఫికెట్స్ ఇస్తారు, మీరే అడ్డుకోవడం సరైనది కాదని సిపిఎం నాయకులు దయ్యాబాట్టారు.ఇఇల్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి నంబరు ఇవ్వకుండా పరిగి తహసీల్దార్, మున్సిపల్ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇంటి నెంబర్ లేని కారణంగా విద్యుత్, త్రాగు నీటి కనెక్షన్స్ కూడా ఇవ్వడం లేదన్నారు. దీని వల్ల గత సంవత్సరం నుండి ఇళ్లు నిర్మించుకున్న పేదలు కరెంట్ లేక, త్రాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇప్పటికైనా తహసీల్దార్, మున్సిపాల్ అధికారులు స్పందించి వెంటనే నూతనంగా నిర్మించుకున్న ఇండ్లకు ఇంటినెంబర్ విద్యుత్, నీటి కనెక్షన్స్ ఇవ్వాలని లేని యెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ,నాయకులు హబీబ్, శేఖర్, గఫార్, గౌస్, అశోక్, వెంకటయ్య, చంద్రమౌళి, అశోక్, ఠాకూర్, నర్సిములు, రాంచేంద్రారెడ్డి, నానోజీ, రాము, అమృతమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జెనీవా యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

**-పాల్గొన్న మెట్టు సాయి సంపత్**

**బషీరాబాద్ మార్చి 26 ప్రజా జ్యోతి**



వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామానికి చెందిన మెట్టు సాయి సంపత్ ఈనెల 24వ తారీఖున జెనీవా యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (యు ఎన్ హెచ్ ఆర్ సి) లో పాల్గొనడం జరిగింది ఈకోపాన్ సొసైటీ భారతదేశంలో ని మానవ హక్కులు అని అంశంపై సమావేశం నిర్వాహించింది. భారతదేశం అనేక రంగాల్లో సాధించిన విశేష పురోగతిని వాస్తవాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటుచేయబడింది. విదేశీ ఎన్జీవో లచే ప్రచారం చేయబడుతున్న అపోహలను నివృత్తి చేయడమే లక్ష్యంగా ఈ చర్చ జరిగింది. ఈ సమావేషంలో ప్రసంగకర్తలు డా. అర్విందా కుమార్, డా. ఎస్.ఎన్. శర్మ, డా. ఫైజా రిఫాత్, సతీష్‌కుమార్ ధామోదరన్, జావేద్ బేఫ్, ఆశ్మా షోరా, సాయి సంపత్ మెట్టూ, పూనమ్ శర్మ, మోహ్మద్ షాహ్ ఫైసల్ పాల్గొని, భారతదేశం యొక్క మానవ హక్కుల పట్ల ఉన్న అంకితభావాన్ని, ప్రజాస్వామిక విలువలను, సమగ్ర అభివృద్ధిని వివరించారు. భారతదేశం మౌలిక సదుపాయాలు, ఆరోగ్య రంగం, విద్య, పర్యాటకం, పరిశ్రమ, ఉపాధి వంటి అనేక రంగాల్లో దూసుకుపోతూ, ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా మారుతున్నట్లు వక్తలు వివరించారు. కాశ్మీర్లోని సానుకూల మార్పులు ముఖ్య చర్చాంశంగా నిలిచాయి. ఆర్టికల్ 370 రద్దు తరువాత, జమ్మూ కాశ్మీర్‌లో వచ్చిన శాంతి, ఆర్థిక పునరుద్ధరణ, భద్రతాభివృద్ధి గురించి జావేద్ బేఫ్, ఆశ్మా షోరా, మోహ్మద్ షాహ్ ఫైసల్ వివరించారు. మౌలిక సదుపాయాల పెరుగుదల, మెరుగైన ఆరోగ్య, విద్యా అవకాశాలు, పర్యాటక రంగం పురోగతి వంటి అంశాలు ప్రదర్శించబడ్డాయి. ఇప్పుడు జమ్మూ కాశ్మీర్ ప్రజలు దేశంలోని మిగతా ప్రజలతో సమాన హక్కులు, అవకాశాలను పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశం యొక్క ప్రతిష్టను కించపరిచేలా పాశ్చాత్య, ఐరోపా మరియు విదేశీ ఎన్జీఓల ఆరోపణలను ఎకో ఫాన్ సొసైటీ ఖండించింది. దుష్ప్రచారం, నిరాధార ఆరోపణల మధ్య కూడా భారతదేశం అభివృద్ధి చెందుతోందని ఈ చర్చలో ద్వార వివరణ ఇచ్చింది. భారతదేశం పై దుష్ప్రచారానికి వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు, మానవతా విలువల పట్ల ఉన్న నిబద్ధత గురించి చర్చించారు. కోవిడ్-19 సమయంలో దేశం చూపిన ప్రతిస్పందన, సాంకేతిక పురోగతి, ప్రపంచ స్థాయి శాంతి స్థాపన, అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యాన్ని ప్రసంగకర్తలు ప్రశంసించారు. భారతదేశం ఒక బాధ్యతాయుత ప్రజాస్వామ్యంగా, తన ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూనే, విశ్వసనీయ అంతర్జాతీయ భాగస్వామిగా నిలుస్తుందని స్పష్టంగా తెలియజేశారు. దేశంలోని పాలనా వ్యవస్థ, మానవ హక్కుల పట్ల నిబద్ధత, ఆర్థిక పురోగతి ప్రజలకు విలువైన జీవన ప్రమాణాలను అందించడంలో కీలకంగా నిలుస్తున్నాయి. భారతదేశం గురించి సమతుల్యమైన, వాస్తవ ఆధారిత ప్రపంచ చర్చ అవసరమని ఈ కార్యక్రమం సూచించింది.

# అసెంబ్లీలో కరణ్ కోట్ రేషన్ షాప్ అంశంపై చర్చించిన ఎమ్మెల్యే

**తాండూర్ మార్చి 26 ప్రజా జ్యోతి:-**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఒక్కో అంశంపై చర్చిస్తున్నారు. తాజాగా బుధవారం రోజు అసెంబ్లీ సమావేశాలలో తాండూరు మండలం కరన్ కోట్ గ్రామంలో అదనంగా రేషన్ షాపు లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జనాభా అధికంగా ఉండడంతో రేషన్ కార్డులు సైతం 800 కు పైగా ఉన్నాయని చెప్పారు. ప్రజలకు సకాలంలో రేషన్ బియ్యం అందించేందుకు తగినన్ని రేషన్ షాపులు మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కొత్తగా ఏర్పడిన గిరిజన తండాలు ఇతర పంచాయతీలలో కూడా రేషన్ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రిని కోరారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన తాహశీల్దార్ వెంకటేష్ ఎస్ఐ పి శంకర్



**బషీరాబాద్ మార్చి 26 (ప్రజాజ్యోతి):**

పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ వెంకటేష్ సూచించారు. బుధవారం రోజు మోడల్ స్కూల్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్న పరీక్ష కేంద్రాన్ని తాసిల్దార్ వెంకటేష్, ఎస్ఐపి శంకర్ సందర్శించడం జరిగింది తహసిల్దార్ వెంకటేష్ ,పరీక్షా కేంద్రాలను పరిశీలించి,ఇన్విజిలేటర్ లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష హాల్లో ఎలాంటి ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు నిర్ణీత వ్యవధి కన్న ముందే విద్యార్థులను తల్లిదండ్రులు తీసుకొచ్చి సహకరించాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఎవరు కూడా అవకతవకలు పాల్పడవద్దని అన్నారు.పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అల్లాపూర్ పంచాయతీ కార్యదర్శి బదిలీ

**తాండూర్ మార్చి 26 ప్రజా జ్యోతి:-**



17 మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న భవాని దారూర్ మండలం మోమిన్ కలాన్ కు డిప్యూటేషన్ పై బదిలీ చేసినట్లు ఎంపీడీవో విశ్వప్రసాద్ వెల్లడించారు. ఖాళీగా ఏర్పడిన అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా ఎవరికి కూడా బాధ్యతలు ఇవ్వలేదని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి భవాని పై కొన్ని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో తాత్కాలికంగా డిప్యూటేషన్ పై బదిలీ చేసినట్లు వెల్లడించారు.

# మంచినీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-ఎంపీడీవో విశ్వప్రసాద్







తాండూర్ మార్చి26 ప్రజా జ్యోతి:-

తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. అదేవిదంగా ఉపాధి హామీ పనులు కావలసిన కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వచ్చే వర్షాకాలం నాటికి నర్సరీలలో మొక్కల పెంపకంపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ సుశీల్ కుమార్, వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శిలు ఉన్నారు.

# గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం



కొడంగల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :

వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని లక్ష్మీ పల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు వేయడానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని మొదటగా గ్రామంలో సీసీ రోడ్లు వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని అందులో భాగంగానే లక్ష్మీ పల్లి గ్రామంలో పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు వేయడం జరుగుతోందని తెలిపారు కార్యక్రమంలో లక్ష్మీ పల్లి మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయం

-ప్రాణాలు పోయినా పట్టించుకోరా.
-అధికారుల నిర్లక్ష్యం
-ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్.

మోమిన్ పెట్ మార్చి 26 (ప్రజా జ్యోతి )

మో మిన్ పేట మండల పరిధిలోని మో రంగ పల్లి గ్రామ సమీపాన గల కార్తికేయ కంపెనీ దగ్గర సోమవారం రాత్రి గోర రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదానికి కారణం ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం అని ఎంఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు ఉద్దాల జైపాల్ అన్నారు ఆయన మాట్లాడుతూ రోడ్లు గుంతల మయంగా ఈ రోడ్డు ప్రమాదకరంగా ఆయన తెలిపారు మొన్నటి రాత్రి తెలియని వాహనం డీ కొని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు వివరాలలోకి వెళ్తే రోడ్డు గుంతల మయంగా మారడం వలన ప్రతిరోజు ఏదో ఒక రకంగా ప్రమాదానికి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు ఈ ఈ విషయం ఎన్నోసార్లు వివిధ పేపర్లో లో వేసినప్పటికీ కూడా ఆర్ అండ్ బి అధికారులకు తెలిసిన తెలియనట్టు పట్టించుకోకపోవడం దారుణం వో దశలో పోలీసు లు స్పందించి తాత్కాలికంగా గుంతల లో కంకర వేయించారు పెద్ద వాహనాలు తిరగడం తో పోసిన కంకర పక్కకు పోయినది రాత్రి సమయంలో గుంతల వాహన దారులకు కనిపించక గుంతలో పడిపోయి గాయాల పాలు అవుతున్నారు కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు అయిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాహనదారులు ఆవేదన తెలియజేస్తున్నారు అని అన్నారు



# సహకార సంఘాల ద్వారా గృహ నిర్మాణానికి రుణాల కోసం ప్రతిపాదనలు

-రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం బలోపేతానికి కృషి చేయండి
-పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి

మోమిన్ పేట్ మార్చి 26 (ప్రజా జ్యోతి )

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా గృహ నిర్మాణ రుణాలపై ప్రతిపాదనలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు పంపించామని రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిఎసిఎస్ చైర్మన్ బండ విష్ణు వర్ధన్ రెడ్డి పేర్కొన్నారు .బుధవారం పిఎసిఎస్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా గృహ నిర్మాణ రుణాలు ఇవ్వడానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకుతో చర్చలు జరిపారని త్వరలో అమలు జరుగుతుందని ఆయన అన్నారు. మోమిన్ పేట సహకార సంఘం లాభాల్లో ఉన్నందున ఏ వన్ గ్రేడ్ వచ్చిందని దీనంతటికీ కారణం సంఘ సభ్యులు సంఘం పరిధిలోని రైతుల సహకారం అని ఆయన అన్నారు. సహకార సంఘంలో ఇప్పటివరకు 40 శాతం వరకు రుణమాఫీ జరిగిందని మిగతా రుణమాఫీ అంచలంచెలుగా జరుగుతుందని ఆయన అన్నారు .సహకార సంఘంలో ఎకరాకు పంట రుణాలు లక్ష రూపాయల వరకు ఇస్తున్నామని అదేవిధంగా దీర్ఘకాలిక రుణాలు కూడా ఐదు లక్షల వరకు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. సహకార సంఘం పరిధిలోని రైతులు పంట రుణాలు ,దీర్ఘకాలిక రుణాలు ,బంగారు అభరణాలపై రుణాలు సకాలంలో చెల్లించి సహకార సంఘం బలోపేతానికి సహకారం అందించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ నారాయణ రెడ్డి, సంఘం డైరెక్టర్లు విద్యాసాగర్ విజయేందర్ రెడ్డి ,నర్సింహారెడ్డి, సామెల్, మాన్య నాయక్ ,పిఎసిఎస్ సిఈఓ శేఖర్ ,బాలయ్య రవికుమార్ ,రమేష్ ,సురేందర్ రెడ్డి ,మహమూద్ వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



# ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలైన సంఘటన చూసి చలించిపోయిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మానయ్యా యాదవ్.



-నిస్వార్థ హృదయంతో గురువారం రోడ్డు గుంతలను పూడ్చుడం చేశారు.

మోమిన్ పెట్ మార్చి 26( ప్రజా జ్యోతి )

మోమిన్ పేట నుండి వికారాబాద్ వెళ్లే రోడ్డులో కార్తికేయ సమీపంలో రోడ్డు గుంతల మయం కావడంతో సుమారు 10 యాక్సిడెంట్లు కావడంతో ఆరు మంది దుర్మరణం పాలు కావడం వల్ల అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మానయ్య యాదవ్ గురువారం ఆర్ అండ్ బి ఏఈ సుస్మిత కు రోడ్డు యాక్సిడెంట్ విషయంలను దృష్టికి తీసుకెళ్లి ఈరోజు వెంటనే ప్యాచ్ వర్కును పూర్తి చేయాలని చెప్పి తే ఒక గ్యాంగ్ మాన్ ను పంపిన్ చారు. ఈరోజు చేయకపోతే మళ్లీ ఎంతోమంది రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలు అవుతారని సొంత పనులు మానుకొని ఈ పని పూర్తి చేస్తే ఎంతోమందికి ఇలాంటి ప్రమాదాలు మళ్లీ పునరావృత్తం కాకుండా ఉంటాయని దృఢ నిశ్చయముతో ప్యాచ్ వర్క్ లను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సీఐ జి వెంకట్ పరిశీలించి కాంగ్రెస్ నాయకున్ని అభినందించారు .ఇలాంటి నిస్వార్థ నాయకులను ఉంటే సమాజానికి కొంతైనా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పాండు యాదవ్ ఎల్చాల్ గ్రామానికి చెందిన మానేయ యాదవ్ గ్యాంగ్ మెన్ చంటి తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది

**-బి అర్ ఎస్ పార్టీ నాయకులు దాచరం కనకయ్య**

జగదేవపూర్ : మార్చి 26(ప్రజాజ్యోతి)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు తమ పంటలు తామే కాల్చుకునే పరిస్థితి వచ్చిందని కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ జగదేవపూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. హామీల పేరుతో రైతులకు కాంగ్రెస్? ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని మాజీ ముఖ్యమంత్రి గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పై మాట్లాడే నైతిక హక్కు నీకు లేదని కనకయ్య ఫైరయ్యారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని పైగా రైతు బంధు మింగిన రాబందు ముఖ్యమంత్రి రేవంత్ అని మండిప డ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో మిషన్ భగీరథ నీరు రెండు అంతస్థుల వరకు నీటి సరఫరా అవుతే ఇప్పుడు ప్రజలకు సరిపడినన్ని నీటి సరఫరా కూడా జరగడం లేదని పైగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం కోత విధించిందని ఆరోపించారు. గత కేసీఆర్ పాలనలో గజ్వేల్ నియోజకవర్గాన్ని వేల కోట్ల నిధులతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని అన్నారు. గజ్వేల్ కి రైలు, రేక్ పాయింట్, అద్వితీయ మైన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఎడ్యుకేషన్ హబ్, నాలుగు వరసల రోడ్లు, మహతి ఆడిటోరియం, ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి, పాండవుల చెరువు, హార్టీకల్చర్ మరియు అగ్రికల్చరల్ యూనివ ర్శిటీ, గజ్వేల్ రింగురోడ్డు ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్లతో కేసీఆర్ గజ్వేల్ ని అభివృద్ధి చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గజ్వేల్ లో ప్రారంభించిన దాదాపు రూ.181 కోట్ల ూపాయల అభివృద్ధి పనులను నిలుపుదల చేశారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 17 నెలల పాలనలో గజ్వేల్ లోఒక్కరూపాయి పని కూడా చేయలేదన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లన్నసాగర్ భునిర్వాసితులకు రూ.1260 కోట్ల రూపాయలను ఇచ్చామని, 90 శాతం వాళ్ల సమస్యలను పరిష్కరించామని అన్నారు. ఒక 5 నుంచి 10శాతం వరకు న్యాయం చేయాల్సి ఉందని అందుకు రూ.200 కోట్ల వరకు నిధులు విడుదల చేస్తే సరిపో తుందని అన్నారు. ఆనాడు మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన రేవంత్ రెడ్డి చేసిన దీక్ష నాటకమా.. లేదా నిజమా అని



ప్రశ్నించారు. నిజమైతే అధికారంలో ఉన్నది మీరే కాబట్టి ఎందుకు వారికి న్యాయం చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. "హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నాలకు అనుమతించడం లేదు. పోలీసులు ఆశా కార్యకర్తలను సొమ్మసిల్లేలా కొట్టారు. గతంలో సర్వశిక్షా సిబ్బంది సమ్మెను సర్కార్ అణిచివేసింది. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం చేతులెత్తేసింది. మాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లే ఎక్కువ. రూ.2 లక్షలకు పైగా రుణం ఉన్న వారు పైడబ్బులు చెల్లిస్తే, మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఆరునెలలైనా వారికి మాఫీ చేయడం లేదు. దేవుళ్లమీద ఒట్టుపెట్టి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి రైతులను మోసం చేశారు. రాష్ట్రంలో అక్కాచెల్లెళ్లు, నిరుద్యోగులు, రైతులు ఆసరా పింఛనుదారులు దగాపడ్డారు. ఈ విషయమై అసెంబ్లీలో అడిగితే ప్రతిదాడులు చేస్తున్నారు తప్పితే సమాధానాలు ఇవ్వడం లేదు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని కూడా ఎత్తేశారు. రుణమాఫీ, రైతు భరోసాపై రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి" అని చెప్పారు, "వానాకాలం రైతుభరోసా ఎగ్గొట్టారు. యాసంగికి ఊరించి, ఊరించి వేస్తున్నారు. బడా కాంట్రాక్టర్లకు మాత్రం రూ.14 వేల కోట్ల బిల్లులు ఇచ్చారు. విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవు! 25వ తేదీ వచ్చినా అంగన్వాడీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేదు. డబ్బుల్లేవంటున్న ప్రభుత్వం... రూ.20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో, రూ.15 వేల కోట్లతో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, రూ.7 వేల కోట్లతో జీహెచ్ఎంసీలో టెండర్లు ఎలా పిలుస్తోంది? ఫ్యూచర్ సిటీ పేరు మీద సీఎం అత్తగారి గ్రామమైన ఆమనగల్లుకు రూ.5వేల కోట్లతో 10 లేన్ల రోడ్డు ఎలా వేస్తున్నారు? సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ వెంట పడతాం. రైతుల పక్షాన నిలదీస్తూనే ఉంటాం" అని కనకయ్య స్పష్టం చేశారు.

# మొక్కజొన్న క్షేత్ర సందర్శన

**జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

మర్కూక్ మార్చి 26(ప్రజాజ్యోతి )

మండలంలోని నరసన్నపేట గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు, పిఎస్బి మరియు ట్రైకోడెర్మా విరిడి ను పంపిణీ చేయడం జరిగిందని రైతులు యాసంగిలో నీరు ఉంటే పత్తి పంట తీసిన తర్వాత మొక్కజొన్న పండించినట్లయితే పంట మార్పిడి జరిగి చీడపీడల ఉధృతి తగ్గుతుందని, అలాగే ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాలు మొక్కజొన్న పండించ వచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ



ఈ ఏసంగి మండలంలోని మొక్కజొన్న 780 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందనీ గత సంవత్సరంలో పోలిస్తే మండలంలో మొక్కజొన్న విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఈ వ్యవసాయ విస్తీర్ణ అధికారి విష్ణు మరియు రైతులు సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, బాలమల్లు మరియు మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఉత్సవాల ఏర్పాటు పనులకు భూమి పూజ చేసిన కమిటీ సభ్యులు

కల్వకుర్తి, మార్చి 26 (ప్రజా జ్యోతి)

పట్టణం లో శ్రీ సీతారామాంజనేయ స్వామీ దేవస్థానం లో ఉగాది , శ్రీరామానవమి , హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లకు బుధవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన హనుమాన్ దేవాలయం కమిటి సభ్యులు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ మాజీ ఛైర్మెన్లు రాచోటి శ్రీశైలం, ఎడమ సత్యం, పిఏ సిఎస్ ఛైర్మెన్ తలసాని జనార్దన్ రెడ్డి, దాచేపల్లి రమేష్, రాంచందర్ సింగ్, చెన్నారం వెంకటయ్య,బాల్ సాయిలు, బృంగి ప్రవీణ్, ఎస్ వెంకటేష్, శ్రీరాములు, గోవిందు, నరేష్, సాయిలు కుంభం కృషయ్య, దేమర్ల సత్యం, కిష్టయ్య,ఆంజనేయ,.బీకం సింగ్, బాల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## పీర్లపల్లిలో పశువైద్య శిబిరం విజయవంతం



జగదేవపూర్:మార్చి26(ప్రజాజ్యోతి)

సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం లోని పీర్లపల్లి గ్రామం లో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పశువులకు సాధారణ చికిత్సలతో పాటు నట్టలమందు అలాగే ఇంకా ఏదైనా వ్యాధులు రాకుండా ఈ వైద్య శిఖరాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ 30 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు గర్భశోక వ్యాధి చికిత్స 25 పశువులకు సాధారణ చికిత్సలు మందులు పంపిణీ 20 పశువులకు గాలి కుంట వ్యాధి 45 తెల్ల పశువులకు ముద్ద చర్మవ్యాధి టీకాలను వెయ్యడం అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, జగదేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సముద్రాల హరినాథ్, నరసింహారెడ్డి, నక్క రాములు గౌడ్ ,పీర్లపల్లి మాజీ ఎంపిటిసి మహేందర్ రెడ్డి బత్తిని మల్లేశం, మల్లికార్జున్ రెడ్డి,అమర రాము రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న క్షేత్ర సందర్శన



జగదేవపూర్, మార్చి26(ప్రజాజ్యోతి)

మండలంలోని జగదేవపూర్ గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత మిషన్లో భాగంగా రైతులకు సబ్సిడీపై మొక్కజొన్న విత్తనాలు, %బూాదీ% మరియు ట్రైకోడెర్మా విరిడి ను పంపిణీ చేయడం జరిగిందని రైతులు యాసంగిలో నీరు ఉంటే పత్తి పంట తీసిన తర్వాత మొక్కజొన్న పండించినట్లయితే పంట మార్పిడి జరిగి చీడపీడల ఉధృతి తగ్గుతుందని, అలాగే ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాలు మొక్కజొన్న పండించ వచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ ఈ ఏసంగి మండలంలోని మొక్కజొన్న 650 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయడం జరిగిందనీ గత సంవత్సరంలో పోలిస్తే మండలంలో మొక్కజొన్న విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఈ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్ మరియు రైతులు అశోక్, బొక్కి గణేష్, కొత్తపల్లి రాజు, పిట్టల యాదగిరి, కొత్తపల్లి బాబు లు పాల్గొన్నారు.

## చిన్నారిని పరామర్శించిన నాగరాజు

జగదేవపూర్:మార్చి 26(ప్రజాజ్యోతి)



జగదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం సుప్పు బసవరాజ్ దంపతుల కూతురు చిన్నారి సానిద్య కుక్కల దాడిలో తీవ్రంగా గాయాలపాలై హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది.విషయం తెలుసుకున్న జగదేవపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుద్ధ నాగరాజు బుధవారం హాస్పిటల్ కి వెళ్లి చిన్నారిని చూసి జరిగిన సంఘటన విషయాలను తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

-మ్యాకల కనకయ్య ముదిరాజ్



మర్కుక్ మార్చి 26(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి బలనర్సు వయస్సు 45గత వారం రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాట చెక్కల నర్సింలు కుమ్మరి పోచయ్య కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల లబ్ధిదారులను ఎంపిక చేసిన కన్వీనర్ దుబ్బాక సిడిపిఓ ఎల్లయ్య

రాయపోల్ /దౌల్తాబాద్ మార్చ్ 26 ప్రజా జ్యోతి



ఆర్థిక పునరావాస పథకంలో భాగంగా దివ్యాంగుల లబ్ధిదారులకు ఎంపిక కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని కన్వీనర్ దుబ్బాక సిడిపిఓ ఎల్లయ్య అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగుల లబ్ధిదారుల కోసం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రోత్సాహంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం ఆర్థిక పురావాస పథకంలో భాగంగా ప్రభుత్వం రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దానిలో భాగంగానే ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న 11 మంది వికలాంగులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ , ఐకేపీ ఏపీఎం యాదగిరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, ఎంపీవో సయ్యద్ గఫూర్ ఖాద్రి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం స్కీం లో దళితులకు మరో మోసం.

తొగుట మార్చ్ 26 (ప్రజా జ్యోతి ):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంల పేరుతో మరోసారి దళితులను మోసం చేస్తున్నది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ముందు వారికి ఇట్టి అవకాశం ఇస్తానని చెప్పినారు ఏ విధంగా ఇస్తారు ఎస్సీ వర్గీకరణ పేరుతో ఇట్టి ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇష్టమని చెప్పినారు ఈ పథకము ఇస్తామన్నారు ఏ విధంగా ఇస్తారు మాలవారికి ఇస్తారా మాదిగ వారికి ఇస్తారా ఇటు పథకాల పేరుతో మాల మాదిగల మధ్య విభజిస్తున్న ప్రభుత్వము ఇకనైనా ఆలోచించాలి సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారు ఇట్టి విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారులు ఉన్నప్పుడు ఒక రేషన్ కార్డు కూడా లేదు ఒక కుటుంబంలో ముగ్గురు అన్నదమ్ములకు ఉంటే ఒకే రేషన్ కార్డు ఉన్నది ఇప్పుడు వారు పెళ్లిళ్లు చేసుకుని విడివిడిగా ఉన్నప్పుడు వాళ్ల పరిస్థితి ఏమిటి ఒక వ్యక్తి ఇట్టి స్కీమ్ లో దరఖాస్తు చేసుకున్నప్పుడు మరో వ్యక్తి దరఖాస్తు చేసుకుంటే ఆ వ్యక్తి దరఖాస్తు చేసుకుంటే ఆన్లైన్లో తీసుకోవడం లేదు మరియు వాళ్ల పరిస్థితి ఏమిటి పరిస్థితి ఏమిటి 2025 ఆదయ ధృపత్రం ద్వారా దరఖాస్తు చేసుకోమన్నారు కానీ ఆ వ్యక్తి దరఖాస్తు చేసుకుంటే అతని ఆన్లైన్లో రిజెక్ట్ అయితున్నది రాష్ట్ర ప్రభుత్వము ఆధార్ కార్డు అనుబంధం చేయలే తప్ప రేషన్ కార్డు తో అనుబంధం పెట్టవద్దు అని సిద్దిపేట జిల్లా తెలంగాణ మాల మహానాడు పక్షాన ప్రభుత్వం మీ మరోసారి ఆలోచించుకోవాలని ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారు బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ ఎస్టీ కార్పొరేషన్ మైనార్టీ కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులు వెంటనే స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపగలరని డిమాండ్ చేస్తున్నాము



## నాసిరకంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు

రాయపోల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి.

నాసిరకంగా, ఇష్టారీతిగా సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని రాంసాగర్ మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో 1వ వార్డులో ఎన్ఆర్ఈజీఎస్ క్రిందా రూ.10 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులలో ఇసుక వాడకుండా మొత్తం డస్ట్ వాడుతూ నాసిరకంగా నిర్మిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఏఈకి తెలియజేసినప్పటికీ కూడా అతడు పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధం లేదని, బిఆర్ఎస్ నాయకులె రోడ్డు నిర్మాణ పనులు చూసుకుంటారని మాట్లాడుతున్నారన్నారు. రోడ్డు నిర్మించిన రెండు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయని, రోడ్డ వేసిన మూడు రోజులకు కూడా క్యూరింగ్ చేయడం లేదని ఆరోపించారు. స్థానిక నాయకులు కమిషన్లకు కక్కుర్తి పడి స్థానికులకు కాకుండా బయట వారికి కాంట్రాక్టు ఇచ్చి నాసిరకంగా నిర్మాణ పనులు చేపిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్డు కింది భాగం మట్టిని తొలగించకుండా పైనే సిసి రోడ్డు పోయడం ద్వారా రోడ్డు ఎత్తు పెరిగి ఇండ్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ విషయాన్ని పై అధికారులతో పాటు ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సురేష్, రామకృష్ణ, కొండారి స్వామి, ఎండి.అన్వర్, రాజు, నర్సింలు, నవీన్, కొండారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న 300మంది మంగోల్ గ్రామస్తులు



-భాజ భజంత్రిలతో తలంబ్రాలను దేవాలయానికి తీసుకెళ్లారు

-మొదటిసారిగా మా గ్రామానికి తలంబ్రాలు రావడం అదృష్టమన్నారు

-రామకోటి రామరాజుకు సన్మానించిన మంగోల్ గ్రామస్తులు

రాయపోల్ మార్చ్ 26 ప్రజా జ్యోతి

భద్రాచల సీతారాముల కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా బుధవారం నాడు కొండపాక మండలం మంగోల్ గ్రామంలో తలంబ్రాలను తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గారిని భక్తులు భాజ భజంత్రిలతో భగవన్నామ స్మరణతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు చేసి హనుమాన్ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. 300 పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు చేస్తున్న నిర్విరామ ఆధ్యాత్మిక సేవకు భక్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులుమాట్లాడుతూ మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఒలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొడకండ్ల పవన్ కుమార్ శర్మ, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.



## రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాల సత్యనారాయణ ను పరామర్శించిన

### దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్

**రాయపోల్ మార్చి 26 ప్రజా జ్యోతి**

రాయపోల్ బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్ణాల సత్యనారాయణ గత పది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి తిరిగి వచ్చిన విషయం తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు నాయిని రాజగోపాల్, దౌల్తాబాద్ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు సర్పుగారి యాదవరెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ డాకురి చంద్రం, శేకర్ రెడ్డి, కొత్తపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అద్యక్షులు బాల్ నర్సయ్య బుధవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో సత్యనారాయణ



నుపరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకునేంతవరకు చికిత్స తీసుకోవాలని వైద్యుల సలహా మేరకు జాగ్రత్తలు పాటించాలి సూచించారు.ఐ

# భూతగధాల్లో ఘర్షణ కత్తితో ఒకరిపై దాడి





**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 26 (ప్రజా జ్యోతి):**

వ్యవసాయ పొలం మేర విషయంలో ఇద్దరు దాయాదుల మధ్య జరిగినటువంటి ఘర్షణలో ఒకరికి గొంతు పై తీవ్ర గాయమైన సంఘటన బుధవారం మధ్యాహ్నం గుడెబల్లూరు గ్రామంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా క్రిష్ణా మండలం గుడెబల్లూరు గ్రామ నల్లగట్టు సమీపంలోని వ్యవసాయ పొలం దగ్గర భూతగదాలతో దాయాదుల మధ్య జరిగిన ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణకు దారి తీసింది. అంతే కాకుండా,ఒకరిపై మరొకరు కర్రలు కత్తితో దాడులకు పాల్పడ్డారు,దాడిలో వివేక్ (24) అనే వ్యక్తి గొంతుపై అతని దాయాది శంకర్ (40) అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్లు బాధితుడు తెలిపాడు. ఇద్దరు దాయదుల మధ్యలో జరిగిన ఘర్షణలో వివేక్ గొంతు తీవ్ర గాయం కావడంతో పరిస్థితి విషమించడంతో చికిత్స కోసం మహబూబ్ నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం: వాకిటి శంకర్, వాకిటి వివేక్ అనే ఇద్దరు దాయాదులు ముందుగా గుడెబల్లూరు గ్రామంలోని వారి ఇండ్ల దగ్గర కొద్దిపాటి గొడవ కావడంతో అది కాస్త పెరిగి గత కొంతకాలంగా ఉన్న భూతగాతాలతో నల్లగట్టు సమీపంలో ఉన్నటువంటి పొలం వద్ద అంజదా 10 గుంటల భూమికోసం చిన్నపాటి గొడవ కాస్త తీవ్ర గర్జనకు దారి తీసింది అని ఇద్దరు మధ్యలో జరిగిన



ఘర్షణలో వాకిటి శంకర్ అనే వ్యక్తి వాకిటి వివేక్ పై కత్తితో దాడి చేసినట్లు బాధితులు తెలిపాడు. అయితే ఈ 10 గుంటల భూమి కోసం గత కొంత కాలంగా దాయాదుల మధ్య భూతగదాలు కొనసాగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘర్షణ పై మక్తల్ సీఐ రామ్ లాల్ ను వివరణ కోరగా బాధితుడు వివేకిచ్చిన ఫిర్యాదు మేరకు వాకిటి శంకర్ అతని భార్య గీత పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ

**కల్వకుర్తి,మార్చ్ 26( ప్రజా జ్యోతి):**

పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల కృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తాం అని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.



## సీపీఐ ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

### –చాడ సమక్షంలో సీపీఐలో పలువురి చేరిక



**చేర్యాల (ప్రజాజ్యోతి) మార్చి 26 :**

ప్రజా సమస్యల పరిష్కారం సిపిఐ ద్వారనే సాధ్యమని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత చాడ వెంకటరెడ్డి అన్నారు. సిపిఐ వంద వసంతాల వార్షికోత్సవాల సందర్భంగా షాదీఖాన ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన సభలో చేరారు. పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు సిద్ధాంతాలకు ఆకర్షితులై చేర్యాల ప్రాంతానికి చెందిన చెందిన అరిగె కావ్య, గూడెపు సంతోష, చుంచు అశోక్, బాబు, మల్లేష్, రాజు, శ్రీకాంత్, ప్రసాద్ 10 మంది సిపిఐలో చేరగా వారికి చాడ వెంకటరెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ తదితరులు ఉన్నారు.

## బొమ్మకూరు డ్యాం నుండి తపస్ పల్లి డ్యాంకు కు నీళ్లు

**చేర్యాల:**



చేర్యాల, కొమురవెల్లి,మండలంలో పలు గ్రామాల చెరువులలో నీళ్లు లేక పంట పొలాలు ఎండుతున్నాయని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తెలియజేయడంతో వారు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి దేవాదుల ప్రాజెక్టు ద్వారా జనగామ నియోజకవర్గం ప్రాంతానికి నీళ్లు అందించడానికి బొమ్మకూరు డ్యామ్ కు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ఈ ఈ, ఏఈలకు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న మాట్లాడుతూ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మంత్రులతో మాట్లాడి నీటిని తపస్ పల్లి డ్యామ్ కు పంపింగ్ ప్రారంభించారు అని తెలిపారు

## సి సి రోడ్డు పనులు ప్రారంభం



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మండలం కాశ గుడిసెల గ్రామంలో సి సి రోడ్డు పనులు ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మురవి ఆధ్వర్యంలో గ్రామ మాజీ సర్పంచ్ షేక్ సమీర్ ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ షరీఫ్, మాజీ ఉపసర్పంచ్ చాంద్ బి ,నాయకులు షేక్ హుస్సేన్, సుభాన్, ఇమామ్, దావూద్, షరీఫ్, మహబూబ్, మదర్, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.